




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 24 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 38 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## రాష్ట్రంలో పంటల బీమా పథకం

ఏయే పంటలకు వర్తింపజేయాలో ప్రతిపాదనలు రూపొందించండి
అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం






# ఉగ్ర 'వేట' మొదలైంది.

## జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు

శ్రీనగర్: ముంబైలో 2008లో జరిగిన మారణహోమం తరువాత పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద ఘటన భారత్‌ను ఉలిక్కిపడేలా చేసింది. అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కావడానికి కాస్త ముందుగా నలుగురు సాయుధ ముష్కరులు 26 మంది టూరిస్టులను పహల్గాంలో పొట్టనపెట్టుకోవడంతో సాయుధ బలగాలు అప్రమత్తమయ్యాయి. ఈ మారణహోమానికి కారకులైన ముష్కరులను మట్టుపెట్టేందుకు పెద్దఎత్తున గాలింపు చర్యలు చేపట్టాయి. వేలాది మంది సాయుధ పోలీసులు, భద్రతా సిబ్బంది జమ్మూకశ్మీర్‌ను జల్లెడ పడుతున్నారు. పలు చోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, అమానుష దాడికి పాల్పడిన ముష్కరులను మట్టుబెట్టి, బాధితులకు న్యాయం చేసేందుకు బలగాలు పూర్తి స్థాయిలో దృష్టిసారించాయని ఇండియన్ ఆర్మీ ఒక ప్రకటనలో తెలిపింది.పహల్గాం దాడులు తప పనేనంటూ అంతగా ప్రాచుర్యంలో లేని కశ్మీర్ రిసెస్టెన్స్ మిలిటెంట్ గ్రూప్ ప్రకటించుకుంది. 85,000 మందికి పైగా బయటవ్యక్తులు (ఔట్ సైడర్స్) కశ్మీర్ ప్రాంతంలో స్థిరనివాసం ఏర్పరచుకోవడం ద్వారా డెమోగ్రాఫిక్ మార్పులు చోటుచేసుకుంటున్నాయని మిలిటెండ్ గ్రూప్ సామాజిక మాధ్యమాల్లో అసంతృప్తి వ్యక్తం చేసింది. మంగళవారంనాడు తాము ఎవరిపై దాడి చేశామో ఆ టూరిస్టులు సాధారణ టూరిస్టులు కాదని, భారత భద్రతా ఏజెన్సీలతో ముడిపడిన వ్యక్తులని పేర్కొంది.

# ప్రధాని నివాసంలో కీలక సమావేశం..

**సింధు జలాలు బంద్**

**1960 నాటి సింధు జలాల ఒప్పందం అమలును నిలిపేసిన భారత్**
**వాఘా-అట్టారీ సరిహద్దు చెక్ పోస్ట్ తక్షణం మూసివేత**
**సార్క్ వీసా మినహాయింపు కింద పాకిస్థానీలకు భారత్‌లోకి ప్రవేశం నిషిద్ధం.. ఇప్పటికే అలా వచ్చినవారి వీసాలు రద్దు**
**ఈ వీసాపై వచ్చిన పాకిస్థానీలు 48 గంటల్లోగా వెళ్లిపోవాలి**
**భారత్‌లోని పాక్ హైకమిషన్‌లో సలహాదారుల గుర్తింపు రద్దు**
**వారంతా వారంలోగా తమ దేశానికి వెళ్లిపోవాలని ఆదేశం**
**2 దేశాల్లోని హైకమిషన్ల సిబ్బంది 55 నుంచి 30కి కుదింపు**
**ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో సీసీఎస్ భేటీ**
**దాయాది దేశంతో సంబంధాలపై అత్యంత కఠిన నిర్ణయాలు**
**నేడు అఖిల పక్ష సమావేశం నిర్వహించాలని భేటీలో నిర్ణయం**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్):
కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రదాడిని భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. దాడి వెనుక ఉన్న పాకిస్థాన్‌తో సంబంధాలపై అత్యంత కఠిన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్ దాహార్తిని తీర్చే సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసేసింది. వాఘా-అట్టారీ సరిహద్దును తక్షణం మూసివేసింది. పాక్ జాతీయులకు భారత్‌లోకి ప్రవేశాన్ని నిషేధించడంతోసహా మరిన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆయన నివాసంలో బుధవారం సాయంత్రం 'భద్రతపై క్యాబినెట్ కమిటీ (సీసీఎస్)' సమావేశమైంది. ఉగ్రదాడిని తీవ్రపదజాలంతో ఖండించింది.

# 16 నెలల్లో 2,44,962 కోట్లు

**రాష్ట్ర ప్రభుత్వం సాధించిన పెట్టుబడులు**
**ఈ ఒప్పందాలతో 80,500 ఉద్యోగాలు**
**తాజాగా సీఎం రేవంత్ జపాన్ పర్యటనలో**
**12,600 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు**
**జపాన్ నుంచి హైదరాబాద్ చేరుకున్న సీఎం**



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో దాదాపు రూ.2,44,962 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈ మేరకు వివిధ దేశాలకు చెందిన కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. ఆ ఒప్పందాలతో ప్రత్యక్షంగా, పరోక్షంగా కలిపి సుమారు 80,500 ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, పారిశ్రామిక అనుకూల పరిస్థితులపై సీఎం రేవంత్ దిగ్గజ కంపెనీలకు వివరిస్తున్నారు. గత ఏడాది జనవరిలో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగా.. ఈ ఏడాది దావోస్ సదస్సులో గతంకంటే మూడు రెట్లు అధికంగా రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. తద్వారా 50 వేల ఉద్యోగాలు

# పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం

**తద్వారా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుద్దాం..**
**బీజేపీ, ఆరెస్సెస్‌లా సిద్ధాంతానికి ప్రాధాన్యం ఇవ్వాలి**
**కాంగ్రెస్‌తో నిమ్న వర్గాలకు న్యాయం: మీనాక్షి నటరాజన్**
**గాంధీభవన్‌లో పీసీసీ పరిశీలకులు, డీసీసీ అధ్యక్షులతో భేటీ**



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్)**
క్షేత్ర స్థాయి నుంచీ పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం పాటించడం ద్వారా ఇతర రాష్ట్రాలకూ ఆదర్శంగా నిలుద్దామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణే.. కాంగ్రెస్ సిద్ధాంతమని, దీన్నే ఆయుధంగా మార్చుకోవాలని అభిప్రాయపడ్డారు. గ్రామ, మండల, బ్లాకు కమిటీల కూర్పు కోసం నియమితులైన 70 మంది పరిశీలకులు, సహ పరిశీలకులతోపాటు డీసీసీ అధ్యక్షులతో బుధవారం గాంధీ భవన్‌లో మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టిన కులగణను కాంగ్రెస్ పార్టీ నమూనాగా దేశానికి చూపుతున్నామని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి కమిటీల నిర్మాణంలో సామాజిక


## ముగిసిన హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలు

**78 శాతం పోలింగ్,112 మందికి గాను ఓటేసిన 88 మంది**
**ఓటింగ్‌లో పాల్గొనని బీఆర్ఎస్, బరిలో బీజేపీ, మజ్లిస్ అభ్యర్థులు**



# 25, 26 తేదీల్లో భారత్ సదస్సు

**రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహణ**
**100కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు**
**రాహుల్‌గాంధీ, ఖర్గే కీలకోపన్యాసం**
**రేపు హైదరాబాద్ డిక్లరేషన్ ఆవిష్కరణ**
**రాష్ట్రంలో పెట్టుబడులపై వివరిస్తాం: భట్టి**
**సదస్సు ఏర్పాట్లపై నేడు సీఎం సమీక్ష**




**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ నెల 25, 26 తేదీల్లో అంతర్జాతీయ స్థాయి 'భారత్ సదస్సు-2025' జరగనుంది. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసీసీ)లోని నోవాటెల్ హోటల్‌లో ఈ సదస్సును నిర్వహించనున్నారు. దీనికి 100కు పైగా దేశాల నుంచి 450కు పైగా ప్రతినిధులు హాజరుకానున్నారు. 100 వరకు ప్రగతిశీల రాజకీయ పార్టీలు, 40-50 మంది వరకు మంత్రులు, మరో 50 మంది వరకు ఎంపీలు, సెనేటర్లు రానున్నారు. రాజకీయ పార్టీలకు చెందిన అంతర్జాతీయ ప్రముఖులు, నిపుణులు సదస్సులో పాల్గొననున్నారు. సదస్సులో అంతర్జాతీయ న్యాయం, సమానత్వం, ప్రగతిశీల సహకారం వంటి అంశాలపై ఉన్నత స్థాయి ద్వైపాక్షిక, సైద్ధాంతిక చర్చలు జరుగుతాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు ప్యానెల్ డిస్కషన్స్ ఉంటాయి. 25వ తేదీన

## హైడ్రాకు కొత్త లోగో

**హెచ్ ఆకారం.. పైన నీటి చుక్కతో డిజైన్**

**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్)**
హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)కి కొత్త లోగో వచ్చింది. చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణ, వాటి పునరుద్ధరణ, విపత్తుల నిర్వహణ,

# ఉగ్ర 'వేట' మొదలైంది.

పర్యటన అర్థాంతరంగా ముగించుకుని..

కాగా, పహల్గాం మారణహోమానికి బాధ్యులైన వారిని ఎట్టి పరిస్థితిల్లోనూ వదలిపెట్టే ప్రసక్తి లేదని ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సౌదీ అరేబియా పర్యటనను అర్థాంతరకంగా ముగించుకుని బుధవారం ఉదయం న్యూఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయం వద్దే జాతీయ భద్రతా సలహాదారు, విదేశాంగ మంత్రి, ఇతర సీనియర్ అధికారులతో సమావేశమయ్యాయి. బుధవారం సాయంత్రం భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీతో కూడా మోదీ సమావేశం కానున్నారు.
వెనక్కి మళ్లుతున్న టూరిస్టులు

పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం పలువురు పర్యాటకులు తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతున్నారు. ఇందుకోసం శ్రీనగర్ నుంచి అదనపు విమానాలను నడుపుతున్నారు. పలువురు పర్యాటకులు శ్రీనగర్‌లో హెూటళ్లను ఖాళీ చేసి టాక్సీల్లో వెళ్లిపోతున్న దృశ్యాలు స్థానిక టీవీల్లో ప్రసారమవుతున్నాయి. "ఇలాంటి పరిస్థితుల్లో మా పర్యటనను ఎలా కొనసాగించగలం?" అని ఢిల్లీ నుంచి వచ్చిన పర్యాటకుడు సమీర్ భరద్వాజ్ ప్రశ్నించారు. ఉద్రిక్తతల మధ్య ప్రయాణం కొనసాగించలేమని, వ్యక్తిగత భద్రతకు తాము ప్రాధాన్యత నిస్తున్నామని తెలిపారు.
%జీవనోపాధిపై ప్రభావం..ఆటోడ్రైవర్లు ఆవేదన

ఉగ్రవాదుల దాడి తమ జీవనోపాధిపై ప్రభావం చూపుతుందని, అయితే దానికంటే కూడా ప్రజల విలువైన ప్రాణాల గురించే తాము ఎక్కువగా ఆలోచిస్తున్నామని హహల్గాం ఆటో డ్రైవర్ గుల్జార్ అహ్మద్ తెలిపారు. ఈ దాడి వల్ల టూరిజం పరిశ్రమపై మచ్చ పడిందని ఆయన వాపోయారు. ప్రజల ప్రాణాలను బలితీసుకున్న ముష్కరులను తీవ్రంగా శిక్షంగా చేయాలని, అప్పుడే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు పాల్పడేందుకు ఎవరూ సాహసం చేయరని అన్నారు.

ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అండ
కాగా, పహల్గాం ఉగ్రదాడిని అత్యంత పాశవిక దాడిగా నాలుగు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చిన ఆమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం ఈ దాడిని సామాజిక మాధ్యమవంలో తీవ్రంగా ఖండిస్తూ భారత్‌కు సంఘీభావం తెలిపారు. ఉగ్రవాదంపై పోరుతో భారత్‌కు అమెరికా అండగా ఉంటుందన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిన్, ఇటలీ ప్రధాని మెలోని సైతం పహల్గాం ఉగ్రదాడిని ఖండించారు. అమాయక ప్రజానీకంపై ఉగ్రదాడులు ఆమోదయోగ్యం కాదని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ అన్నారు. జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పహల్గాం ఘటనపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. మా అతిథులు లోయను (కశ్మీర్) విడిచిపెట్టి వెళ్తుండటంతో హృదయం బరువెక్కిపోయిందని, అయితే ఇదే సమయంలో వాళ్లు ఎందుకు వెళ్లిపోతున్నారో అర్థం చేసుకోగలమని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటకులు సురక్షితంగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాల్సిందిగా ప్రభుత్వ యంత్రాగానికి ఆదేశాలిచ్చామని చెప్పారు.
మరోవైపు, ఉగ్రదాడులకు పాల్పడిన వారి వెనుక ఎవరున్నారనేది అధికారికంగా ఇంకా ధ్రువీకరణ కానప్పటికీ పాక్ తీవ్రవాద గ్రూపులే ఈ అమానుషానికి పాల్పడినట్టు అనుమానిస్తున్నామని అధికారులు తెలిపారు. కాగా, పహల్గాం దాడిలో పలువురు టూరిస్టులు ప్రాణాలు కోల్పోవడంపై పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి షఫ్కత్ ఖాన్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

## ప్రధాని నివాసంలో కీలక సమావేశం..

దాడిలో మృతి చెందినవారి కుటుంబాలకు సానుభూతి తెలిపింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. పహల్గాంలో పర్యటించి వచ్చిన కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా.. అక్కడి పరిస్థితి గురించి భేటీలో వివరించారు. ఈ దాడికి పాల్పడినవారిని, అందుకు ప్రేరేపించినవారిని తీవ్రంగా శిక్షించేంతవరకూ విశ్రమించకూడదని సమావేశం నిర్ణయించింది. పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని త్రివిధ దళాలకు సూచించింది.

కాగా.. పహల్గాం ఉగ్రదాడిపై గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కూడా ఈ భేటీలో నిర్ణయించారు. సీసీఎస్ సమావేశం ముగిసిన అనంతరం.. అందులో తీసుకున్న కీలక నిర్ణయాల గురించి విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వెల్లడించారు. అవేంటంటే..

ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో 1960లో కుదుర్చుకున్న సింధు జలాల ఒప్పందం అమలు నిలిపివేత. ఈ నిర్ణయంతో.. సింధు, దాని ఉపనదులైన జీలమ్, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నుంచి పాకిస్థాన్‌కు నీటి సరఫరాను ఆపేస్తారు. సీమాంతర ఉగ్రవాదానికి మద్దతును పాక్ విశ్వసనీయంగా, కచ్చితంగా నిలిపివేసేదాకా ఈ ఒప్పందం అమలు కాదని భారత్ ప్రకటించింది.

వాఘా-అట్టారీ వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్ తక్షణ మూసివేత. సరైన పత్రాలతో ఆ దారి గుండా ఇప్పటికే భారత్‌లోకి ప్రవేశించినవారు మే1లోపు అదే మార్గంలో వెళ్లిపోవాలని ఆదేశించింది.

సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాక్ జాతీయులకు భారత్‌లోకి ప్రవేశం నిషిద్ధం. ఇప్పటికే అలా వచ్చినవారి వీసాలు రద్దయిపోతాయి. ఈ మినహాయింపు కింద భారత్‌లో ఉన్న పాక్ జాతీయులందరూ 48 గంటల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాల్సి ఉంటుంది. న్యాయమూర్తులు, చట్టసభల సభ్యులు, సీనియర్ అధికారులు, వాణిజ్య ప్రముఖులు, పాత్రికేయులు, క్రీడా ప్రముఖులు.. ఇలా 24 కేటగిరీలకు చెందిన ప్రముఖులు సార్క్ దేశాల మధ్య వీసా రహిత ప్రయాణం చేసేందుకు వీలుగా 1992లో ఈ పథకాన్ని ప్రారంభించారు. దీని కింద.. ఆయా కేటగిరీలకు చెందిన ప్రముఖులకు వారి వారి దేశాలు ఏడాది వ్యాలిడిటీ ఉన్న ప్రత్యేక వీసా స్టికర్ ఇస్తాయి. ఆ స్టికర్ ఉంటే సార్క్ దేశాలకు వారు సంప్రదాయ వీసా లేకుండానే ఎన్నిసార్లయినా రావొచ్చు, పోవచ్చు.

పాకిస్థానీ హైకమిషన్‌లో ఉన్న రక్షణ, సైనిక, నౌకా దళ, వైమానిక దళ సలహాదారులందరినీ అవాంఛిత వ్యక్తులుగా (పర్సొనా నాన్ గ్రేటా) ప్రకటించింది. వారం రోజుల్లోగా వారంతా తమ దేశానికి తిరిగి వెళ్లిపోవాలని ఆదేశించింది. అలాగే.. ఇస్లామాబాద్‌లో ఉన్న భారత హైకమిషన్‌లోని రక్షణ, సైనిక, నౌకా దళ, వైమానిక దళ సలహాదారులందరినీ భారత్ ఉపసంహరించుకుంది. ఆ పోస్టులన్నీ రద్దు చేసింది.

రెండు దేశాల్లోని హైకమిషన్లలో సిబ్బంది సంఖ్యను 55 నుంచి 30కి తగ్గించింది. మే 1 నుంచి ఈ నిర్ణయం అమలు కానుంది.

## పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం

న్యాయాన్ని అమలు చేయాలని.. అహ్మదాబాద్ సీడబ్ల్యూసీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. ఈ నిర్ణయాన్ని తెలంగాణలోనే మొదటగా అమలు చేసి ఆదర్శంగా నిలుద్దామన్నారు. బీజేపీ, ఆరెస్సెస్ సిద్ధాంతాలు ఉన్నత వర్గాలకు ప్రయోజనాన్ని కలిగించేవైతే.. కాంగ్రెస్ సిద్ధాంతం నిమ్న వర్గాలకు న్యాయం చేస్తుందన్నారు.


అయితే, ఈ విషయాన్ని ఆయా వర్గాలకు అర్థమయ్యేట్లు చెప్పలేకపోతున్నామన్నారు. గ్రామ స్థాయి నుంచే కమిటీ నిర్మాణంలో సామాజిక న్యాయాన్ని అమలు చేసి.. ఆయా వర్గాల అభిమానం చూరగొనాలన్నది రాహుల్ ఉద్దేశమన్నారు. బీజేపీ, ఆరెస్సెస్ మాదిరిగానే కాంగ్రెస్ సైతం సిద్ధాంతానికి ప్రాధాన్యం ఇచ్చి ప్రజల్లోకి వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సిద్ధాంత పోరాటానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పదవుల దగ్గరి నుంచి వనరుల వరకు అన్ని వర్గాల వారికీ భాగస్వామ్యం కల్పించినప్పుడే పార్టీ, ప్రభుత్వం బలంగా నిలబడతాయన్నారు. పార్టీ, ప్రభుత్వ పదవుల్లో సీనియర్లకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పీసీసీ పరిశీలకులు ఏయే అంశాలపై సమీక్షలు నిర్వహించాలన్నది వివరించారు. కాగా, సమావేశానికి నలుగురైదుగురు పరిశీలకులు హాజరు కాకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత కీలక సమావేశానికి రాలేనంత కారణాలు ఏం ఉంటాయని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ ప్రక్షాళనలో పీసీసీ పరిశీలకుల బాధ్యత అత్యంత కీలకమైందన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే స్థానిక ఎన్నికలు జరగబోతున్నాయని, వేలాది మంది కార్యకర్తలకు పదవులు దక్కే అవకాశం ఉందన్నారు. కాగా, టీపీసీసీ కార్యవర్గం, డీసీసీ అధ్యక్షుల పేర్లు ఇవేనంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం.. నిజం కాదని మహేశ్‌గౌడ్ ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. అనంతరం కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ నేతలతో మీనాక్షి సమావేశమయ్యారు. అక్కడ పార్టీ ఓటమి గల కారణాలేంటి? అనే వివరాలను నేతలను అడిగి తెలుసుకున్నారు.

మీనాక్షితో ఎమ్మెల్యే రాజ్‌గోపాల్‌రెడ్డి భేటీ

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని మీనాక్షి నటరాజన్ సూచించినట్లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి తెలిపారు. గతంలో ఎంపీగా ఆమెతో కలిసి పని చేశానని, పార్టీ ఇన్‌చార్జిగా నియమితులైన అనంతరం ఆమెను మొదటిసారి కలిసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా ఇన్‌చార్జిలు, పార్టీ నిర్మాణంపై చ ర్చించినట్టు వివరించారు. మంత్రి వర్గంలో చోటు ఆశిస్తున్న రాజ్‌గోపాల్‌రెడ్డి.. పార్టీ ఇన్‌చార్జిను కలవడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు.. పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం కల్పించడం ద్వారా నియోజకవర్గ స్థాయి ప్రణాళిక, అభివృద్ధి పనుల్లో వారు క్రియాశీలంగా పాల్గొనేందుకు అవకాశం ఏర్పడుతుందని కాంగ్రెస్ ఎంపీలు మల్లురవి,. సురేశ్‌షెట్కార్, రఘురామిరెడ్డి, కావ్య, అనిల్‌కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు వారు మీనాక్షికి వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల హామీలను అమలు చేస్తుండడంతో కాంగ్రెస్ పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని వివరించారు.

## ముగిసిన హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలు

**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్)**
హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బుధవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోని రెండు పోలింగ్ కేంద్రాల్లో ఎక్స్‌అఫీషియో సభ్యులు, కార్పొరేటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 112 మంది ఓటర్లకుగాను 88 మంది ఓటు వేశారు. 78.57 శాతం పోలింగ్ నమోదైనట్లు రిటర్నింగ్ అధికారి (ఆర్‌వో) అనురాగ్ జయంతి తెలిపారు. మజ్లిస్ అభ్యర్థిగా మిర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు బరిలో నిలిచారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పోటీకి దూరంగా ఉన్నాయి. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఓటు హక్కు వినియోగించుకోగా.. పార్టీ నిర్ణయం మేరకు బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు 24 మంది పోలింగ్‌లో పాల్గొనలేదు. మజ్లిస్ ప్రజాప్రతినిధులు 50 మందిబీ బీజేపీ నుంచి 24 మందిబీ కాంగ్రెస్ నుంచి 14 మంది ఓటు వేశారు. 31 మంది ఎక్స్‌అఫీషియో సభ్యులకు గాను 22 మంది, 81 మంది కార్పొరేటర్లకుగాను 66 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా.. మధ్యాహ్నం 2 గంటలకల్లా 88 మందీ ఓటేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ జీహెచ్‌ఎంసీ ఆఫీసులోని భవన నిర్వహణ విభాగం గదిలో ఉన్న పోలింగ్ కేంద్రంలో, కార్పొరేటర్లు లైబ్రరీ హాల్‌లోని కేంద్రంలో ఓటేశారు. పోలింగ్ ముగిశాక బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూంలో భద్రపర్చారు. 25న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు జరగనుంది. బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు కొందరు ఓటింగ్‌కు వస్తున్నారని ప్రచారం జరిగినప్పటికీ.. ఎవరూ పోలింగ్‌లో పాల్గొనలేదు. ఎన్నికల నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్, మజ్లిస్ ఒక్కటేనని, మజ్లీస్ ను నిలువరించేది బీజేపీ మాత్రమేనని ఆ పార్టీ అభ్యర్థి గౌతమ్‌రావు చెప్పారు.



## 25, 26 తేదీల్లో భారత్ సదస్సు

'హైదరాబాద్ డిక్లరేషన్'ను ఆవిష్కరించనున్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కీలకోపన్యాసం చేయనున్నారు. ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ప్రసంగిస్తారు.
అర్జెంటినా విదేశాంగ మాజీ మంత్రి జోర్జ్ టయానా, కొలంబియా కార్మిక శాఖ మాజీ మంత్రి, సెనేటర్ క్లారా లోపెజ్ ఓబ్రెగాన్, స్వీడన్ విదేశాంగ మాజీ మంత్రి అన్ లిండె, క్యూబా కమ్యూనిస్టు పార్టీ అంతర్జాతీయ వ్యవహారాల హెడ్ ఎమిలియో లొజాడా, మలేషియా న్యాయ శాఖ మంత్రి ఎం.కుల సేగరన్‌లతో పాటు దేశంలోని ప్రముఖ రాజకీయ పార్టీ నాయకులు దిగ్విజయ్ సింగ్, పవన్ ఖేరా, సుప్రియా శ్రీనాటె, సల్మాన్ ఖుర్షీద్, జ్యోతిమణి తదితరులు సదస్సుకు హాజరు కానున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 140 సంవత్సరాలు కావడం, అలీన ఉద్యమానికి బీజాలు వేసిన బాండుంగ్ సదస్సు 70వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు రోజుల భారత్ సదస్సును ప్రతిష్మాత్మకంగా నిర్వహించబోతోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచంలో భౌగోళిక, రాజకీయ, ఆర్థిక, ప్రజాస్వామికంగా పెను మార్పులు సంభవిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రభుత్వం తొలిసారిగా ఈ సదస్సును నిర్వహిస్తుందన్నారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీ స్వప్నమైన 'న్యాయ్'ను ప్రతిబింబించేలా ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలపై చర్చలు ఉంటాయని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించిన 'తెలంగాణ రైజింగ్'పై కూడా చర్చిస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడంపై అంతర్జాతీయ ఇన్వెస్టర్లు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వివరిస్తామని తెలిపారు. కాగా.. సదస్సు ఏర్పాట్లపై గురువారం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి.. మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్షించనున్నారు.

## హైడ్రాకు కొత్త లోగో

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ లక్ష్యంగా పని చేస్తున్న సంస్థ.. దాన్ని ప్రతిబింబించేలా నూతన లోగోను రూపొందించింది. హైదరాబాద్ నగరాన్ని సూచిస్తూ హెచ్ ఆకారం, అందులో ఆంగ్ల అక్షరాల్లో హైడ్రా.. పైన నీటి చుక్కతో లోగో డిజైన్ చేశారు. అంతకుముందు జీహెచ్‌ఎంసీలో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విజిలెన్స్ డిజాస్టర్ మెనేజ్‌మెంట్ (ఈవీడీఎం)గా ఉన్న విభాగాన్ని ప్రత్యేక సంస్థ హైడ్రాగా ఏర్పాటు చేస్తూ 2024 జూలై 19న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్‌లను జీహెచ్‌ఎంసీ పరిధిలోకి తీసుకొచ్చారు. ఈవీడీఎం.. దాని విధులను ప్రతిబింబించేలా పాత లోగో ఉండడంతో.. నూతనంగా ఏర్పడిన హైడ్రా విధులు, లక్ష్యాలకు అనుగుణంగా కొత్త లోగోను రూపొందించినట్టు సంస్థ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వ ఆమోదంతోనే నూతన లోగోను ఎంపిక చేసినట్టు తెలిసింది.

## రాష్ట్రంలో పంటల బీమా పథకం

రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వానాకాలం, యాసంగి సీజన్లలో ఏయే పంటలకు బీమా వర్తింపజేయాలనే అంశంపై అధికారులు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. సచివాలయంలో బుధవారం వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. వానాకాలంలో రైతులు సుమారు 128 లక్షల ఎకరాల్లో పంటలు వేస్తారని, ప్రకృతి విపత్తులతో నష్టం కలిగే సంభావ్యత ఆధారంగా రాష్ట్రాన్ని 11 క్లస్టర్లుగా విభజించినట్టు ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారులు మంత్రికి తెలిపారు. దిగుబడి ఆధారిత బీమా పథకంలో వరి, మొక్కజొన్న, కంది, మినుము, సోయాబీన్, వేరుశనగ, శనగ, నువ్వులు తదితర పంటలు.. వాతావరణ ఆధారిత బీమా పథకంలో పత్తి, మిరప, మామిడి, పామాయిల్, టమాట, బత్తాయి పంటలకు బీమా వర్తింపజేసే అవకాశం ఉన్న నేపథ్యంలో... రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పథకానికి రూపకల్పన చేయాలని తుమ్మల ఆదేశించారు.

## 16 నెలల్లో 2,44,962 కోట్లు

అందుబాటులోకి రానున్నాయి. అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్ పర్యటనల్లో భాగంగా రూ.14,900 కోట్ల మేర పెట్టుబడులను సాధించారు.

తాజాగా జపాన్ పర్యటనలో రూ.12,600 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకోగా 30,500 ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, సీఎం రేవంత్ జపాన్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని బుధవారం రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్, ఎమ్మెల్యేలు ప్రకాషగౌడ్, వీర్లపల్లి శంకర్, టీ రామ్మోహన్‌రెడ్డి తదితరులు సీఎంకు స్వాగతం పలికారు.

## భూసమస్యలు పరిష్కరించేందుకే భూభారతి



**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
నూతనకల్, ఏప్రిల్ 23 : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు పరిష్కరించడానికే భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. బుధవారం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయాంలో తెచ్చిన ధరణి చట్టం ఒక కుటుంబానికే పనికివచ్చిందన్నారు. భూభారతి చట్టం జూన్ 2 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. తహసీల్దార్ స్థాయి అధికారే వచ్చి రూపాయి ఖర్చు లేకుండా రైతుల సమస్యలు పరిష్కరిస్తారన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న సాదాబైనామాల దరఖాస్తుదారులందరికీ పట్టాలు ఇస్తామన్నారు. భూభారతి చట్టం పూర్తిస్థాయిలో ప్రజల్లోకి వెళ్లడంలో అధికారులు బాధ్యత వహించాలన్నారు.

## ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌కు బుద్ధి చెప్పాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్



భువనగిరి టౌన్, ఏప్రిల్ 23: దేశంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌కు కేంద్ర ప్రభుత్వం బుద్ధి చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్ అన్నారు. జమ్మూకాశ్మీర్ పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళిగా బుధవారం రాత్రి భువనగిరిలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో ఆయన మాట్లాడారు. ఇప్పటికైనా కుహనా సెక్యులర్ వాదులు కళ్లు తెరిచి నిజమైన టెర్రరిస్టులను గుర్తించాలన్నారు. మృతులకు నివాళులు అర్పించి పాకిస్తాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్, పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, మునిసిపల్ మాజీ వైస్‌చైర్మన్ మాయ దశరథ, చందా మహేందర్‌గుప్త, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, కె.మల్లిఖార్జున్, బూరుగు మణికంఠ, మంగు నర్సింహారావు, భట్టు క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

పహల్‌గామ్ దాడి హేయమైన చర్య : కాంగ్రెస్
పహల్‌గామ్ దాడి హేయమైన చర్య అని మునిసిపల్ మాజీ చైర్మన్లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్ అన్నారు. దాడిని నిరసిస్తూ బుధవారం రాత్రి భువనగిరిలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో వారు మాట్లాడారు. ఉగ్రవాదాన్ని నియంత్రించాలని, బాధితుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. మృతులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పిట్టల బాల్‌రాజ్, సామల రవీందర్, చప్పిడి శిరీష, గుర్రాల శ్రీనివాస్, తాడూరి నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు ఇంటర్ విద్యార్థినుల ఆత్మహత్య

### ఇంటర్ పరీక్షల్లో ఫెయిలైనందుకే..

లక్షెట్టిపేట,: ఇంటర్‌మీడియట్ పరీక్షల్లో ఫెయిలైన ముగ్గురు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్నారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణంలోని గోదావరి రోడ్డుకు చెందిన పందిరి అశ్విత(17) ఓ సబ్జెక్టులో ఫెయిల్ అయినట్లు తెలియడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అలాగే, కామారెడ్డి జిల్లా భిక్కనూరు గ్రామానికి చెందిన పూజ(17) బుధవారం తెల్లవారుజామున ఇంట్లో కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకొని బలవన్మరణానికి పాల్పడింది. మరో ఘటనలో.. భూపాలపల్లి జిలా పలిమెల మండల కేంద్రంలోని అప్పాజీపేటకు చెందిన జాడి సంజన(16) ఆత్మహత్యకు పాల్పడింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ప్రాణాలు తీసుకుంది.

# గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలు జరపాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

**భద్రాద్రి కొత్తగూడెం /చుంచుపల్లి / ఏప్రిల్ 23 / అక్షరం న్యూస్ - :**
ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే ఉత్సవాలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన చుంచుపల్లి సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు, పేద ప్రజల పక్షాన నిల్చున్నది ఎర్రజెండానేనని, వారికి అనేక హక్కులు, సౌకర్యాలు సాదించి పెట్టింది ఎర్రజెండానేనని అన్నారు. కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక ఏఐటీయూసీ, సిపిఐ పోరాటం ఉందని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టం సాధించి పెట్టింది కమ్యూనిస్టులేనని అన్నారు. ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశామని, భవిషత్తులో మరింత అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలని, హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడుతోందని దీని గ్రామీణ కార్మికులు, ప్రజలు వ్యతిరేకించి కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల్లో కలసిరావాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో, కార్మిక



క్షేత్రాల్లో జెండావిష్కరణలు జరపాలని, సదస్సులు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి చికాగో అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దీటి లక్ష్మీపతి, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, కంటెం శ్రీనివాసరావు, మాడే రాంప్రసాద్, కంటెం సత్యనారాయణ, దారా శ్రీనివాస్, కోడి లింగయ్య, మాధవరావు, రమణయ్య, లక్ష్మయ్య, రాధాకృష్ణ, దేవరగట్ల రాంబాబు, సాగర్, సత్తిబాబు, రాజు, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం పై సందేహాల నివృత్తికి కృషి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం**
**ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు**
**మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక**
**మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -23 అక్షరం న్యూస్
భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం పై రైతులకు ప్రజలకు ఉన్న సందేహాలను పూర్తిస్థాయిలో నీ వృత్తి చేస్తున్నామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. బుధవారం మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్దనిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చుని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.
అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చుని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చుని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని,



స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు.

వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు.భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి
సురేష్ , మంథని తహసిల్దార్ కుమార స్వామి, రైతులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి రైతుల హక్కులను కాపాడే చట్టం

## స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి


**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 23 :**
భూభారతి చట్టం రైతుల హక్కులను కాపాడే చట్టం, భూభారతి దేశానికే దిక్సూచి అని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో... భూ భారతి చట్టం మీద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలలో రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిలో అనేక లోపాలు ఉన్నా యని,వాటి ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు మళ్ళీ అలాం టి సమస్యలు తలేత్తకుండా భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. భూభారతి పోర్టల్ లో భూ విస్తీర్ణంలో మార్పులు, మిస్సింగ్ సర్వే నంబర్, సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించినట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి ఆధార్ ఉన్నట్లుగా ప్రతి భూమికి భూదార్ అనే యూనిక్ నంబర్ ఇచ్చి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేయనున్నట్లు చెప్పారు.జూన్ 2 నుండి



ఆన్ లైన్ లో భూభారతి చట్టం రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి రానున్నట్లు వెల్లడించారుఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గంగా రాం ,తహసీల్దార్ ఎండీ మోసిన్ ముస్తాబా,ఎంపీడీఓ శ్రీనివాసులు, జనగామ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, రెవెన్యూ శాఖ అధికారులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 23:**
కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల విషయం లో విఫలం అయ్యాయని సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి విమర్శించారు.బుధవా రం మండలకేంద్రంలో సిపిఐ పార్టీ మహాసభ బీర్రు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.రాష్ట్రంలో రైతు పండిం చిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక పొగాకు రైతులు పండిం చిన పంటకు వ్యాపారులు 5 వేల నుండి పదివేల వరకు కొనుగోలు చేసి రైతులను దగా చేస్తున్నా రని ఆరోపించారు.గత సంవత్సరం ఇదే పొగాకును రైతుల నుండి 10 వేల నుండి 15 వేల రూపాయలకు వ్యాపారులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం పొగాకు రైతులను వ్యాపారాస్తులు నిలువు దోపిడీ చేస్తున్నారని మండి పడ్డారు. వెంటనే రైతుల నుండి కొనుగోలు చేసే పొగాకుకు15వేల నుండి 20 వేలు ధర వచ్చే విదంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అయన డిమాండ్ చేసారు.అదేవిదంగా వరి ధాన్యానికి క్వింటల్ కు 2500 లకు కొనుగోలు చేయాలని అయన ప్రభుత్వాన్ని కోరారు. అకాల వర్షానికి పంట నష్టపో యిన రైతులకు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని అయన డిమాండ్ చేసారు.ఐకేపీ సెంటర్ లకు రైతులు తీసుకొచ్చిన ధాన్యం అకాల వర్షానికి తడిసిన ధాన్యం సైతం ప్రభుత్వం కొనుగో లు చేయాలని అయన అన్నారు. లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వ ర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని అయన ప్రభు త్వాన్ని



హెచ్చరించారు.అనం తరం రఘునాథ పల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా సురుగు రమేష్ను ఎన్నుకోగా, సహాయ కార్యదర్శిగా బీర్రు నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలోసిపిఐ పార్టీ నాయకులు పేర్నె ఐలయ్య కూరాకుల రాములు,అరూరి గాలయ్య, వెంకటయ్య,బుచ్చయ్య,మల్లయ్య,మరికుక్కల సంతోష్,నాగరాజు, రమేష్, ఐలయ్య,లక్ష్మయ్య, రామ నర్సు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జిగా ఎస్. సరిత .

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 23 / అక్షరం లీగల్ న్యూస్ - :: తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జిగా ఎస్. సరిత బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి పాటిల్ వసంత్ నుండి ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటికే సికింద్రాబాద్ ఫ్యామిలీ కోర్టులో విధులు నిర్వహిస్తున్న ఆమె బదిలీపై కొత్తగూడెం చేరుకున్నారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా రెండోవ అదనపు జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. సాయి శ్రీ, కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెందు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బాగం మాధవరావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు మోహన్ దాస్, కిరణ్ కుమార్, జిల్లా న్యాయశాఖ అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, నిమ్మల మల్లికార్జున్ శుభాకాంక్షలు తెలిపారు.



# కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా కె. కిరణ్ కుమార్



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఎప్రిల్ 23/ అక్షరం లీగల్ న్యూస్ - :**
తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా కె. కిరణ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి మీరా ఖాసీం నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో మొదటి అదనపు జడ్జిగా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై కొత్తగూడెం వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.
అనంతరం రెండోవ అదనపు జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. సాయి శ్రీ, కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెందు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బాగం మాధవరావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు మోహన్ దాస్, కిరణ్ కుమార్, జిల్లా న్యాయశాఖ అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, నిమ్మల మల్లికార్జున్ శుభాకాంక్షలు తెలిపారు.

# పెహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తున్నాం

## ఉగ్రమూలాలను అంతం చేస్తేనే దేశానికి, పౌరులకు రక్షణ

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఎప్రిల్ 23/ అక్షరం న్యూస్ - :**
పెహల్గాంలో పౌరసమాజంపై ఉగ్రవాదుల దాడి అమానుశమని, ఈ దాడిని, హత్యాకాండను కండిస్తున్నామని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సబీర్ పాషా అన్నారు. పెహెల్గం ఉగ్రదాడిపై వారు స్పందిస్తూ ఈ విధమైన దాడులు హత్యాకాండ, హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవటం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిం ఉంచాలని, ఉగ్రవాదాన్ని తుద ముట్టించి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఉగ్రము మూలాలను అంతం చేస్తేనే దేశానికి దేశ పౌరులకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. దేశ ప్రజల ప్రాణబద్రతకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. అమాయక ప్రజలను చంపడం ద్వారా ఉగ్రవాదులు సాధించేది ఏంటని ప్రశ్నించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి వారు సంతాపం ప్రకటించారు, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# కొడుకు పుట్టిన రోజు సందర్భంగా టీషర్ట్స్ పంపిణీ

## - పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రాగుల పర్శరాములు గౌడ్ కుమారుడు హిషన్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా ఎండాకాలం దృష్ట్యా వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ కార్మికులకు బుదవారం టీషర్టులు, టోపీలు ను పరుశురాములు గౌడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హమాలి సంఘం కార్మికులు మాట్లాడుతూ పర్శరాములు తన కొడుకు పుట్టినరోజున హమాలీలకు టీషర్టులు, టోపీలు ను పంపిణీ చేసి తన సేవా భావాన్ని కనబరచడం అభినందనీయమన్నారు.పుట్టిన రోజు అంటే కేకులు కట్ చేయడం కొత్త బట్టలు చిందు పొందుగా మారిపోయింది అన్నారు. పర్శరాములు చేపట్టిన కార్యక్రమం గ్రామంలో ఉన్న యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఇంట్లో జరిగే శుభకార్యాలకు తోచిన రీతిలో సామాజిక సేవ చేయాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం కరీంనగర్ లోనీ ఫీడింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాశం సమ్మయ్య, మనోహర్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర దాడికి నిరసనగా తల్లాడ లో నల్ల బ్యాడ్జీలు కొవ్వొత్తులతో ర్యాలీ..

## పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం..

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్/ఏప్రిల్ 23 /తల్లాడ (అక్షరంన్యూస్)**
ఉగ్ర దాడికి నిరసనగా .తల్లాడ లో నల్ల బ్యాడ్జీలు ..కొవ్వొత్తులతో ర్యాలీ..పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం..సైనిక దుస్తుల్లో వచ్చి ముస్లింలా, కాదా అని నిర్ధారించుకొని మరీ హత్యాకాండకు పాల్పడటం ఉగ్రవాదుల పిరికిపంద చర్యకు నిదర్శనమని తల్లాడ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చల్లా నాగులు ధ్వజమెత్తారు. కాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లా పహల్గాంలో విహారానికి వెళ్లిన 26మంది హిందువులను పాకిస్తాన్ ఉగ్రవాదులు పొట్టనపెట్టుకొవడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో తల్లాడ మండల కేంద్రంలో రింగ్ రోడ్డు సెంటర్ మీదుగా వరకు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అక్కడ పాక్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో రాయల రమేష్, పులి వెంకటేశ్వర్లు, సంగీతం సాయి చందు, మల్లెడు వెంకటయ్య, గొల్లమందల నరేష్, నన్ను పనేని హరి, వినాగ, శ్రీకాంత్, సాయి,చల్లా రాము, చల్లా నర్సింహారావు, బత్తుల బాలకృష్ణ, ఉదయగిరి, రామారావు, గోపాలరావు, వేము అశోక్, పుల్లారావు, పొదల రాము తదితరులు పాల్గొన్నారు.



# జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను.

### తమిళనాడు, కర్ణాటక బిజెపి సహ ఇన్‌ఛార్జ్ పొంగులేటి

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్)**

జమ్మూలోని పహల్గామ్‌లో అమాయక పౌర పర్యాటకులపై జరిగిన అనాగరికమైన, అమానుషమైన ఉగ్రవాద దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్న భారతీయ జనతా పార్టీ జాతీయ నేత, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల బిజెపి సహ ఇన్‌ఛార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి తీవ్రంగా ఖండిరచారు. ఈ మేరకు ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయం నుండి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శాంతికి భంగం కలిగించడం, ప్రజలలో భయాన్ని సృష్టించడమే లక్ష్యంగా ఈ పిరికిపంద చర్య జరిగిందని, భారత మిలట్రీ దుస్తుల్లో వచ్చి ఈ దురాఘాతానికి పాల్పడటం పాకిస్తాన్ ఉగ్రవాదుల పిరికిపంద చర్యకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ చర్య ద్వారా మానవత్వం మంటగలవడంతో పాటుగా, ఒక దేశం మౌనంగా భరించే విలువలపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ నిర్ణయాత్మక నాయకత్వంలో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిశిత పర్యవేక్షణలో, అన్ని భద్రతా సంస్థలు పరిస్థితిని చురుకుగా అంచనా వేస్తున్నాయని, ఈ ఉగ్రవాద నేరస్థులకు వ్యతిరేకంగా బలమైన ప్రతిస్పందనను సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ క్లిష్టమైన సమయంలో, భారతదేశంలోని ప్రతి శాంతి ప్రేమికుడు ఇటువంటి దుష్ట, విధ్వంసక శక్తులకు వ్యతిరేకంగా భుజం భుజం కలిపి ఐక్యంగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజల ఐక్యత, సోదరభావ స్ఫూర్తిని విచ్ఛిన్నం చేసేందుకు ఇలాంటి ఉగ్రదాడులు జరుగుతున్నాయని, దాన్ని తిప్పికొట్టేలా బలమైన సందేశాన్ని వారికి వినిపించాలని పిలుపునిచ్చారు. దాడిలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# ఖబర్దార్ పాక్ ఉగ్రవాదులారా

- సైనిక దుస్తుల్లో వచ్చి హత్యలు చేయడం పిరికిపంద చర్య..
-పాక్ కుక్కలను ఏరివేసేందుకు భారత్ సిద్ధంగా ఉంది....
- భారత ప్రజలు ఐక్యంగా నిలబడి ఉగ్రాన్ని తుడిచిపెట్టాలి..
-బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు
- ఉగ్ర దాడికి నిరసనగా ఖమ్మంలో కొవ్వొత్తులతో ర్యాలీ..
పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం..




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్)**

సైనిక దుస్తుల్లో వచ్చి ముస్లిం, కాదా అని నిర్ధారించుకొని మరీ హత్యాకాండకు పాల్పడటం ఉగ్రవాదుల పిరికిపంద చర్యకు నిదర్శనమని బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ధ్వజమెత్తారు. కాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లా పహల్గాంలో విహారానికి వెళ్లిన 26మంది హిందువులను పాకిస్తాన్ ఉగ్రవాదులు పొట్టనపెట్టుకోవడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నగరంలోని ఆర్ %ఒ బి గెస్ట్ హౌస్ నుండి మయూరి సెంటర్ మీదుగా ట్రాఫిక్ సిగ్నల్ వరకు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించి అక్కడ పాక్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ "ఇది యుద్ధం కాదు%ో% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరుచుకుపడిన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య




మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి," అంటూ పిలుపునిచ్చారు.

"పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో,

"ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం," అని స్పష్టం చేశారు.

"ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణులకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీ గోంగూర వెంకటేశ్వర్లు , జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ప్రవీణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, తొడుపునూరి రవీందర్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు టేకుమట్ల వీర గౌడ్, ఓబీసీ మచ్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, బోయినపల్లి చంద్రశేఖర్ జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు కందుల కృష్ణ , జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రుద్రగాని మాధవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూకే శ్యామ్ సుందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల బాటలో బీజేపీ

### తాండ్ర వినోద్ రావు

**భద్రాచలం ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్)**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన, జిల్లా జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ చింతల చెరువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు, గిరిజన మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బిక్కులాల్ నాయక్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ ఖండించిందని, వారి జీవితం మొత్తం అవమానాల మధ్య కొనసాగిందని అన్నారు. అంబేద్కర్ ప్రతిపాదించిన హిందూ కోడ్ బిల్లుకు మద్దతు ఇవ్వకపోవడం, ఆయనను పార్లమెంటుకు రాకుండా అడ్డుకోవడం, మరణానంతరం మర్యాదలు చేయకపోవడం వంటి అనేక ఉదాహరణలు వెల్లడించారు. ఇక కేంద్రంలోని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అంబేద్కర్ సిద్ధాంతాలను గౌరవిస్తూ పలు పథకాలు అమలు చేస్తోందని వివరించారు. రాజ్యాంగ దినోత్సవంగా నవంబర్ 26ను ప్రకటించడం, పంచ తీర్థాల అభివృద్ధి, భీమ్ యాప్ ప్రారంభించడం వంటి కార్యక్రమాల ద్వారా అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లిందని తెలిపారు. కేంద్ర మంత్రివర్గంలో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మంత్రులకు ప్రాధాన్యత ఇవ్వడం, న్యాయమూర్తుల నియామకాల్లో సమానత పాటించడం, 33% మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం వంటి చర్యలు బీజేపీ కట్టుబాటును చాటుతున్నాయని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడిపై విచారం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండేందుకు ప్రజలంతా ఏకతాటిపై ఉండాలని కోరారు.



ప్రధానమంత్రి మోదీ ఉగ్రవాద నిర్మూలనకు దృఢసంకల్పంతో ముందడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, కో కన్వీనర్ బాలరాజు, మెట్ల వెంకటేష్, భద్రాచలం మండల అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా నాయకులు నాగబాబు, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారీతిన ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేస్తే చట్టరీత్యా చర్యలు

### భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

**భద్రాచలం ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్)**

భద్రాచలం సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడైనా అనుమతులు లేకుండా ఎవరైనా ఇష్టారీతిన హోర్డింగులు కడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ బుధవారం హెచ్చరించారు. ఇటీవల కాలంలో కొందరు రోడ్ల పక్కన, డివైడర్లకు మధ్య ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు కడుతున్నారని ఇలాంటి చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నదని, అంతే కాకుండా వర్షాలు, ఈదురు గాలులు వీచినప్పుడు ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు తెగిపోయి ప్రమాదాలు సంభవించే అవకాశాలు కూడా ఉన్నాయని అన్నారు. గ్రామ పంచాయతీ అధికారుల అనుమతి తీసుకున్న ప్రకారం వారు కేటాయించిన స్థలాల్లోనే ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఇక మీదట ఎవరైనా ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలకు, ఇతర ప్రమాదాలకు కారకులయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి పుట్టినరోజు, ఇతర కార్యక్రమాలకు సంబంధించిన, బ్యానర్లను అనుమతులు లేకుండా ఏర్పాటు చేసినా, ప్రమాదాలకు కారణమయ్యేలా ఏర్పాటు చేసిన వారిపై ఖచ్చితంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా ఆ ఫ్లెక్సీలు, హోర్డింగులు ప్రింటింగ్ చేసే వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## ప్రభుత్వంతో సింగరేణి కాలరీస్ అధికారుల అవగాహన ఒప్పందం

### కలెక్టర్ ని కలిసిన సింగరేణి అధికారులు



**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్)**

మణుగూరు సింగరేణి అధికారులు బుధవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని ఐడిఓసీలో కలిశారు. మణుగూరు మండలంలో ఉన్న అన్నారం గ్రామంలో తిమారెడ్డి కుంట పూడిక తీత పనికి కలెక్టర్ ని కలిసి ప్రభుత్వంతో 70.83 లక్షలు కు గాను ఎంఒయు చేసుకున్నారు. సింగరేణి కాలరీస్ వలన సంస్థ చుట్టుపక్కలలో ఉన్న గ్రామాలలో అందరికీ కూడా విద్య, వైద్య సహాయం ఉద్యోగ సౌకర్యాలు కలిపిస్తూ చెరువులు, కుంటలు,వ్యవసాయం, మౌలిక వసతులు తదితర అనేకమైనటువంటి సదుపాయాలు ప్రజలకు కలిపిస్తున్నందుకు సింగరేణి అధికారులను కలెక్టర్ అభినందించారు.

# భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం



అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్)**

రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

రాష్ట్రప్రభుత్వంతీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై బుధవారం చొప్పదండిలోని జి ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించనుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఆధారాలతో దరఖాస్తు చేస్తే పాస్ పుస్తకాల్లోని తప్పులను సవరిస్తామని తెలిపారు.

ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాల ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు.

గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతున్నాయని తెలిపారు.ధరణిలో భూ సమస్యల పరిష్కారానికి ఎటువంటి నియమ నిబంధనలు లేకపోవడంతో రైతులు, అధికారులు తీవ్ర సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. రైతులు తమ భూమిని తాము అవసరానికి అమ్ముకునే పరిస్థితి కూడా ఉండేది కాదని అన్నారు. ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలూ లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారులు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ఇలఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.

కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ మాట్లాడుతూ... భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వ్యవసాయ అదనపు సహాయ సంచాలకులు ప్రియదర్శిని, మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పద్మాకర్ రెడ్డి, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ పోషకాహారం తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్)**

ప్రతి మహిళ తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని, మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. చొప్పదండి మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం ముగింపు ఉత్సవాలకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషకాహారం పట్ల మహిళలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి మహిళ పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలతో వండిన ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలందరికీ ఉచిత వైద్య పరీక్షలు చేయిస్తున్నామని, మహిళలందరూ ఆరు నెలలకు ఒకసారి ఉచిత పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.

అంగన్వాడీ కేంద్రాలు పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మారాయని, రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన టీచర్లు అంగన్వాడీలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పిల్లలకు పోషకాహారంతో పాటు కార్పొరేట్ కు ధీటుగా విద్యను నేర్పుతున్న అంగన్వాడీల్లో ఆరు సంవత్సరాల లో పిల్లలందరినీ చేర్పించాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు చెల్లించే డబ్బును పొదుపు చేసి భవిష్యత్తులో పిల్లల ఉన్నత చదువులకు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం అంగన్వాడి పిల్లలకు ప్రీస్కూల్ సర్టిఫికెట్లు అందజేశారు. పోషకాహార మేళాను పరిశీలించారు. గర్భిణీలకు సీమంతాలు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, సిడిపిఓ సర్సింగారాణి, ప్రత్యేక అధికారి తిరుపతిరావు, డిసిపిఓ పర్వీన్, తహసిల్దార్ నవీన్ కుమార్, మెడికల్ ఆఫీసర్ శ్రీ కీర్తన, సూపర్వైజర్ శశి కుమారి పాల్గొన్నారు.



# ప్రకృతి పుత్రుని కుటుంబానికి మాజీ ఎంపీ నామ సహాయం..

## పద్మశ్రీ వనజీవి రామయ్య దశదిన కర్మ నిమిత్తం నామ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్)**
ఇటీవల పరమపదించిన ప్రముఖ పర్యావరణవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య దశదిన కర్మ గురువారం జరగనున్న నేపథ్యంలో, ఆయన కుటుంబానికి ఆర్థికంగా తోడుగా నిలవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు, నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కొంత నగదు సహాయాన్ని అందించారు. ఇటీవల రామయ్య స్వగృహానికి నామ వచ్చినప్పుడు
వారి కుటుంబానికి అండగా వుంటానని రామయ్య కుటుంబ సభ్యులకు నామ చెప్పడం జరిగిందని అందులో భాగంగా ఈ సాయాన్ని బుధవారం నాడు ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి లో రామయ్య స్వగృహం లో వారి సతీమణి జానమ్మకు బీఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ॅ%వనజీవి రామయ్య పర్యావరణ పరిరక్షణ కోసం చేసిన సేవలు భారతదేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. చెట్లను మనుషులుగా చూస్తూ వాటిని సంరక్షించడం ఆయన జీవిత ధ్యేయంగా మారిందని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రకృతి పట్ల
ప్రేమ, పట్టుదల, త్యాగానికి చిరునామా అన్నారు. నామ నాగేశ్వరరావు గతంలో కూడా పలు సందర్భాలలో వనజీవి రామయ్య ని వ్యక్తిగతంగా కలుసుకుని, ఆయన సేవలను అభినందించారని, అంతే కాకుండా వారి చేసే కార్యక్రమాలకు నామ తోడ్పాటు అందజేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. దశదిన కర్మకు అవసరమైన ఖర్చులను కొంతవరకూ భరించేందుకు ముందుకొచ్చిన నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సమయాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా మానవతా విలువలతో స్పందించటం అభినందనీయం అని పలువురు ప్రజాప్రతినిధులు వ్యాఖ్యానించారు. వనజీవి రామయ్య తన జీవితాంతం వృక్షాలను ప్రేమిస్తూ, వాటి పరిరక్షణకే తన జీవితాన్ని అంకితంగా గడిపారని తెలిపారు. వనజీవి రామయ్య మహెూన్నత వ్యక్తి అని వారి కుటుంబానికి అండగా నిలవడం మన బాధ్యత అన్నారు. నామ నాగేశ్వరరావు నిరంతరం ప్రజల కోసం పాటుపడే నాయకుడే కాకుండా మానవతావాదిగా ఆయన చేసే సేవ కార్యక్రమాలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ బీఆర్ఎస్ నాయకులు పేరం



వెంకటేశ్వర్లు, గొడ్డేటి మాధవరావు, వాకాదని కోటేశ్వరరావు, పాల్వంచ రాజేష్, బానోత్ కృష్ణ, శీలం రవికుమార్, ఏపూరి తరుణ్, మేకల ఉదయ్ కుమార్, ఆలకుంట వెంకటేష్, డి.ఎల్లయ్య, పి.ఎల్లయ్య, డి.బాబు, పి.లక్ష్మయ్య, జి.వెంకటేష్, కళ్లెం సీతయ్య, ఎరపుల రాజా, ఏడుకొండలు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నిల్వ చేసిన ఆహార పదార్థాలకు కమీషనర్ జరిమానా



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 23 అక్షరం న్యూస్**
మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది పలు బేకరీలు హెూటల్లో తనిఖీలు నిర్వహించారు ఈసందర్భంగా నిల్వ ఉంచిన చికెన్ మరియు ఇతర ఆహార పదార్థాలను గుర్తించి దుకాణ యజమానులకు 5,500 రూపాయలు జరిమానా విధించారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో ప్రతి హెూటల్స్ రెస్టారెంట్స్ మరియు బేకరీలు మీయొక్క దుకాణాలు మరియు వంట గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని శుభ్రంగా ఉన్నటువంటి ఆహారాన్ని ప్రజలకు అందించాలని అన్నారు మున్సిపల్ ఆధ్వర్యంలో నిత్యం తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్,వార్డ్ ఆఫీసర్లు శ్రీనివాస్, ప్రదీప్,సుధీర్,సద్దాం మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# టిపిబిఓ, ఎస్ హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించిన..

## సుడా వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్)
ఏప్రిల్ 23 న నిర్వహించుకునే ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆ సందర్భంగా సుడా జెపిఓ ఇటికాల భాస్కర్ సంకలనం చేసిన టిపిబిఓ, ఎస్ హ్యాండ్ బుక్ ను సుడా వైస్ చైర్మన్,మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆవిష్కరించారు.క్రొత్తగా టీజిపిఎస్సి ద్వారా ఉద్యగం లో చేరిన టౌన్ ప్లానింగ్ అధికారులకు,టౌన్ ప్లానింగ్ విధులపై ప్రాధమిక విషయ పరిజ్ఞానం అందించటం కోసం ఈ పుస్తకాన్ని వివిధజీవో లను క్రోడీకరించి సంకలనం చేయటం జరిగింది అని ఇటీకాల భాస్కర్ తెలిపారు..ఈ సందర్భంగా కమిషనర్ రచయితని అభినందించారు.ఈ కార్యక్రమం మున్సిపల్ సిపిఓ రాజ్ కుమార్, ఏసిపి వసుంధర, ఏపిఓ ఖాదర్, టిపిఎస్ నరేష్ పాల్గొన్నారు.

# ప్రగతి పాఠశాలలో అంగరంగ వైభవంగా 30వ వార్షికోత్సవ వేడుకలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 23 అక్షరం న్యూస్:
స్థానిక ప్రగతి పాఠశాల 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండేలా తల్లిదండ్రులకృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పిల్లలకు మొబైల్స్ ఇవ్వొద్దని పిల్లల్ని ఎల్లప్పుడూ గమనిస్తూ నడిపించాలని దానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎంత కృషి చేయాలని అన్నారు. అంతకుముందు డిఇఓ మాధవి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థినీ విద్యార్థులకు అబాకస్, ఐఐటి, ఎస్ఎస్సి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతకుముందు 30 సంవత్సరాల వార్షిక నివేదిక పాఠశాల కేశవరెడ్డి వివరించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఏఐ) సహకారంతో సీబీఎస్ఈ ఇంటిగ్రేటెడ్ సిలబస్ విద్యా బోధన ఉంటుందని పోషకులకు వివరించారు అలాగే 1995 నుండి ప్రగతి విద్యాసంస్థల ప్రగతిని వీడియో రూపంలో పోషకుల ముందు ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఇంకా యూకేజీ విద్యార్థులకు అలాగే ఐదవ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థిని విద్యార్థుల చిన్నారుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా హనుమాన్ నిత్య రూపకం అలరించింది. బాణాసంచా అద్భుత ప్రదర్శన నిలిచింది. పాఠశాల కరస్పాండెంట్ కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు మల్లోజుల విజయానంద్, టీబీజీకేఎస్ నాయకులు మిరియాల రాజిరెడ్డి, డాక్టర్ విజయకుమార్, నాగరాజా కుమారి, పాఠశాల హెడ్మాస్టర్ రాము, నారాయణ శర్మ, ఈశ్వర ప్రసాద్, పాశం ఓదెలు యాదవ్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పోషకులు పెద్ద సంఖ్యలో వార్షికోత్సవ కార్యక్రమంలో ఆనందంతో పాల్గొన్నారు.

# పహల్గామ్ ఉగ్రదాడిపై యువజన కాంగ్రెస్ నాయకుడు అడపా అనిల్ తీవ్ర ఖండన..

## అమాయకులపై జరిగిన దాడి మానవత్వాన్ని మంటగలిపింది..

### భద్రతా వైఫల్యానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి..

### ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 / తల్లాడ (అక్షరంన్యూస్)**
జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో పర్యాటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకుని జరిగిన ఉగ్రవాద దాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దాడిలో ఇప్పటి వరకు 25 మందికిపైగా అమాయకులు ప్రాణాలు కోల్పోయిన దురదృష్టకర ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సమేతంగా విహారయాత్రకు వెళ్లిన పర్యాటకులపై జరిగిన ఈ కిరాతక దాడి మానవతా విలువలపై జరిగిన దాడిగా భావించాలి.ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను."ఇది మోడీ ప్రభుత్వానికి మరియు వారి నిఘా వ్యవస్థకు ఘోరమైన వైఫల్యానికి నిదర్శనం. దేశ ప్రజల భద్రతను నిర్ధారించాల్సిన కేంద్ర ప్రభుత్వ బాధ్యతను నిర్వర్తించడంలో ఘోరంగా విఫలమయ్యారు,""ఈ అమానుష ఘటనలో బాధితుల కుటుంబాలకు తక్షణమే న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, భద్రతా వ్యవస్థను సమీక్షించి మరింత బలోపేతం చేయాలి,"అలాగే, "దేశ పౌరుల ప్రాణాలు కేంద్ర



ప్రభుత్వానికి ప్రాధాన్యం కావాలి. ప్రజలలో భద్రతపై నమ్మకాన్ని పునరుద్ధించడానికి కేంద్ర ప్రభుత్వం చొరవచాలి"సత్తుపల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ తరపున అమాయకులపై జరిగిన ఈ దాడికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి. మృతుల కుటుంబాలకు యువజన కాంగ్రెస్ తరపున వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి తెలియజేశారు.

# విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాల అధిరోహించాలి..

## ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వైరా ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్ నవీన జ్యోతి సూచన..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 /వైరా (అక్షరంన్యూస్)**
ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాల అధిరోహించాలని వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నవీన్ జ్యోతి తెలిపారుబుధవారం వైరా ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం పాస్ అయిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ మరియు టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ తల్లిదండ్రులు కోరికలు గమనించి తమ శక్తి మేరకు విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాల అధిరోహించాలని ,ఇందుకు అధ్యాపకులందరూ సహకారం అందజేస్తారని తెలుపుతూ, విద్యార్థులు చెడుసాహసాలు పట్టకుండా ,విద్యా దశలో మంచి అభివృద్ధి సాధించినట్టయితే జీవితంలో మంచిగా రాణిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల లో ద్వితీయ ,ప్రథమ సంవత్సరం లో అత్యుత్తమ మార్కుల సంపాదించిన సోమశేఖర్, మౌనిక ,సఫియా, కళ్యాణి ,ఎం తరుణ్ ,వినయ్ కుమార్ మరియు ఎన్ మణి సంపన్న , మౌనిక, పిఅప్ప ,బి నాగ లత, సిహెచ్ మహేష్ ,టి వరుణ్ విద్యార్థుల్ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.



# మారుమోగిన కంట మహేశ్వర నామస్మరణం..



**వేద పండితుల మంత్ర ఘోష నడుమ విం గ్రహ ప్రతిష్ట...**

**కొండవనమాలలో కొలువుతీరిన గౌడ కుల దైవం.**

**శ్రీ బాలాజీ స్టేట్ అధినేత వత్సవాయి రవి ఆధ్వర్యంలో ప్రతిష్ట మహెూత్సవాలు.**

**సంబండ వర్గాలను ఏకం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.**

**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**దైవచింతనతో మానసిక ప్రశాంతత.**

**శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్)**

కొండ వనమాల గ్రామంలో కొలువైన కొలువైన కంఠమహేశ్వరుడు. వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ గౌడ కులదైవం కొలువుదీరింది. గౌడ కులస్తుల ఆశలు ఆకాంక్షలను అద్దం పడుతూ భవిష్యత్తులో వారి కోరికలను తీర్చే కొంగుబంగారంగా కంఠమహేశ్వర స్వామి కొలువు తీరారు. శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్ల కల సహకారం అయింది. మంత్రాల నడుమ భక్తుల జయ జయ ద్వానాల నడుమ విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం కొండ వనమాల సీతారాంపురం గ్రామంలో బుధవారం శ్రీ కంఠ మహేశ్వర స్వామి సురమాంబ దేవిల విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామ ప్రజలందరూ ఏకూవ జామునే పుణ్య స్నానాలు ఆచరించి ఆలయం వద్దకు చేరుకొని ఉదయం 7:54 గంటలకు విగ్రహ ప్రతిష్ట తంతు ముగించారు. అనంతరం గ్రామంలో నిర్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఆలయం వద్ద మహా అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి ఆ గ్రామ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల గ్రామ ప్రజలందరూ విరివిగా హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి సేవలో తరించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

**సంబండ వర్గాలను ఏకం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.**

**వైరా ఎమ్మెల్యే రామాదాసు నాయక్.**

సంపండవర్గాలను ఏకం చేసి రాజ్యాధికారాన్ని చేపట్టిన మహా మనిషి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వైరా ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్ కొనియాడారు. ఆనాడే బడుగు బలహీన వర్గాలను ఒక తాటిపైకి తెచ్చి తనకంటూ సొంత సైన్యం ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటను చేజిక్కించుకున్నారని తెలిపారు. ఆ కోటనుండే ప్రజల ఆశలు ఆకాంక్షలను నిర్వర్తించే విధంగా ప్రజాపాలన కొనసాగించారన్నారు. అంతేకాకుండా పోరాటస్ఫూర్తినింపారని, దృఢమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆనాడే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నిరూపించారని తెలియజేశారు.

**దైవచింతనతో మానసిక ప్రశాంతత**

**శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి**

దైవచింతనతో మానసిక ప్రశాంతత కలిగిద్దని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ దైవ కార్యక్రమాల్లో పాల్గొనాల న్నారు. ధర్మాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే నాకు జన్మనిచ్చిన గ్రామంలో మా కుల దైవం కంట మహేశ్వర స్వామి సురుమాంబదేవిల ఆల యాన్ని నిర్మించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కార్యాలయపు ఇన్చార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి, కొనిజర్ల మాజీ ఎంపీపీ, గ్రామ పెద్దలు గోసు మధు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమరగాని వెంకన్న గౌడ్, గోప నాయకులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్, గుడిద శ్రీనివాసరావు గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, బెల్లంకొండ శరత్ గౌడ్,కుక్కల నాగేశ్వరరావు గౌడ్, గ్రామ గౌడ కుల పెద్దలు వత్సవాయి పుల్లయ్య, పొలగాని సుధాకర్, మరీదు వెంకయ్య, మోతపోతుల వెంకటేశ్వర్లు, మరీదు నాగేశ్వరరావు, పొలగాని లక్ష్మీనారాయణ, బొజ్జగని రమేష్, యాదవ్ సంఘం పెద్దలు, పెద్ద గొల్ల జానబోయిన మల్లయ్య, గోసు సాయిబాబు, బొరిగల పుల్లయ్య, సింగాల కృష్ణ బాలాజీ ఎస్టేట్ కార్యాలయం ఇన్చార్జి పోగుల రవికుమార్, కార్యాలయపు సిబ్బంది మార్కెటింగ్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# పాఠశాలలకు అనేక మౌలిక సదుపాయాలు అందించాం..

**– ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా మండలంలో అనేక ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలను వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందించామని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పేర్కొన్నారు వైరాలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి ఫిషరీస్ కాలనీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 12 వేల రూపాయలు విలువైన మైక్ సెట్ ను బుధవారం పాఠశాలకు అందించారు జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు చొరవతో ఆర్థిక సహాయంతో పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కాపామురళీకృష్ణ మాట్లాడుతూ వైరా మండలంలో అనేక పాఠశాలలకు అంగనవాడి కేంద్రాలకు కావలసిన మౌలిక సదుపాయాలను దాతలు ద్వారా క్లబ్ ద్వారా అందించామని తెలిపారు. మండలంలో పాఠశాలలకు పర్మినెంట్ ప్రాజెక్టులుగా బోర్లను అదేవిధంగా మండలంలో అనేక పాఠశాలలకు డిజిటల్ టీవీలను అందించామని తెలిపారు పాఠశాలలకు బెంచీలు టాయిలెట్స్ రూమ్స్ ఆట వస్తువులు అంగనవాడి కేంద్రాలకు బీరువాలు పిల్లలకి డ్రస్సు లు వంట సామాగ్రిని అందించామని తెలిపారు బ్రాహ్మణపల్లి అగ్రహారంలో స్థానికుల చొరవతో 50 వేల రూపాయలు విలువైన మంచినీటి బోర్ ను పర్మినెంట్ ప్రాజెక్ట్ గా చేపట్టామని తెలిపారు పాఠశాల పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు ఉపాధ్యాయులతోనే నవ సమాజ నిర్మాణం సిద్ధిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు భావి భారత పౌరులను తీర్చిదిద్దుతూ నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్నారని విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల నిర్వహిస్తున్న కృషి అజరామరంగా నిలిచిపోతోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.







అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలిశెట్టి నరసింహారావు అతిథులను ఘనంగా సన్మానించి మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్ చేపడుతున్న అనేక కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ కొనియాడారు. వైరాలో లయన్స్ కంటి హాస్పిటల్ ద్వారా అనేకమంది పేదలకు నిరుపేదలకు కంటి చూపులు ప్రసాదించిన ఘనత వైరా లయన్స్ క్లబ్ కు దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు జిల్లా కమిటీ సభ్యులు ఏడు నూతల బుచ్చి రామారావు ఏ ఏ పీ సి చైర్మన్ రజిని అంగనవాడి ఫాతిమా ఉపాధ్యాయులు బి రామకృష్ణ మరియు పోటు మధుసూదన్ రావు పాఠశాల సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడి తీవ్రంగా ఖండించిన .. బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 /వైరా (అక్షరంన్యూస్)**



పహల్గంలో ఉగ్రవాదుల చేతిలో చంపబడిన 27 మంది అమాయక పర్యాటకులపై దాడిని తీవ్రంగా ఖండించారు. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు. ఇది అనాగరిక చర్య... ఈ దాడిలో గాయపడిన 20 మంది త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నారు.

## కాశ్మీర్ లో ఉగ్రదాడి అమానుషం... ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్)**

జమ్మూకాశ్మీర్ లో పహ్లాగావ్ లో టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి చేసి 27 మందిని హత్య చేయడం పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు దాడి చేసి పర్యాటకులను హత్య చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి సంఘటనలు చాలా దూరదృష్టకరని అన్నారు. ఇలాంటి సంఘటనలను దేశం యావత్తు ఖండించాలని ఇది అత్యంత అమానుష చర్య అని ఆయన అన్నారు..

## మోదుగు వారి ఓణీలు వేడుకలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు కోటా కోటి మాదిగ..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా:- మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో మోదుగు అనిల్ కుమార్,ద్వారక దంపతుల కుమార్తె మెర్సి ఓణీల వేణుక బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కోటా కోటి మాదిగ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వెంట మోదుగు మురళి,ఆదూరి ఆనంద్,మోదుగు కృష్ణ, మోదుగు వినోద్ కుమార్, వేల్పుల సైదుబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలు



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 23 అక్షరం ప్రతినిధి**

తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) తెలంగాణ రాష్ట్ర సమితి, రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలు ఈనెల 21, 22 తేదీల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది, మొదటి రోజు రాష్ట్ర మహాసభ సందర్భంగా వేలాది మంది కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రతినిధుల మహాసభ రెండు రోజులపాటు ఎలైట్ హెూటల్ లో కొనసాగింది. ఈ మహాసభలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి 250 మంది ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. భవన నిర్మాణ కార్మికులు సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు రూపొందించడం జరిగింది. ఈ మహా సభలో పలు తీర్మానాలు ఆమోదించి రాష్ట్ర నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. మొదటిరోజు బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొనగా రెండవ రోజు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు, డిప్యూటీ కార్యదర్శి మోటె నరసింహ, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు పానుగంటి పర్వతాలు పాల్గొన్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు మోటె నరసింహ, అధ్యక్షులు మారగోని ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గన్నారపు రమేష్, ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, గాదె లక్ష్మీనారాయణ, నూనె వెంకటేశ్వర్లు, జి పరమేష్, జి రాజు ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి సహాయ కార్యదర్శులు, కమతం యాదగిరి, ఎస్ మల్లేష్, పిట్టల సమ్మయ్య, వేల్పుల మల్లికార్జున్ కడారి రాములు, కే వెంకటేష్ ఎన్ శివశంకర్ కోశాధికారి కన్యగారి నరసింహారెడ్డి 75 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## కాశ్మీరు లోయలో ఉగ్రవాదుల నరమేధాన్నితీవ్రంగ ఖండించిన.. బిజెపి పార్టీ జిల్లా నాయకులు -ఆపతి వెంకట రామారావు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 /తల్లాడ (అక్షరంన్యూస్)**



కాశ్మీరు లోయలో ఉగ్రవాదుల నరమేధాన్ని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు ఆపతి వెంకట రామారావు తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులు చేసిన ఈ నరమేధాన్ని పిరికిపంద చర్యగా పేర్కొంటున్నాను. కాశ్మీరులోని పహల్గాం లో అక్రమంగా చొచ్చుకు వచ్చిన ఉగ్రవాదులు దాదాపు 26 మందిని అతికిరాతకంగా చంపటం అత్యంత హేయమైన చర్య అని, దీన్ని భారత ప్రభుత్వం సహించదని అతి త్వరలో నిందితులను ఏరిపారేస్తుందని ఈదుచర్య మన పక్కనున్న దాయాది దేశానిదే నని భారత్ ప్రతిష్టను ప్రశాంతతను అభివృద్ధిని గొప్పతనాన్నివారు జీర్ణించుకోలేకపోతున్నారని త్వరలో వారికి కూడా తగిన శాస్తి చేసే రోజు వస్తుందని హెచ్చరించారు తద్వారా చనిపోయిన మృతుల కుటుంబాలకు ఈ చర్య ఓదార్పునిస్తుందని ఆయన తెలిపారు. పచ్చని కొండల్లో నెత్తుటీ ఎర్లు పారించిన ఈ చర్యను భారత ప్రభుత్వం తిప్పి కొడుతుందని ఆశ భావాన్ని అనే వ్యక్తం చేసారు. భారత ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ప్రజలను కాపాడుతూనే ఉందని, ఇలాంటి దుశ్చర్యలను ప్రతి భారత పౌరుడు తిప్పికొట్టాలని ఈ దుష్ట చర్యలకు పాల్పడిన దాయాది దేశం ప్రపంచ ఉగ్రముకలకు కేంద్రబిందువైందని ప్రపంచంలో ఎక్కడ ఉగ్రదాడి జరిగినా మూలాలు పాకిస్తాన్లోనే వెలువడుతున్నాయని ప్రపంచశాంతికి ఈ దేశం విఘాతంగా మారాయని ఇలాంటి దేశానికి తగిన బుద్ధి చెప్పాలని మరల సర్జికల్ స్ట్రైక్ చేసి ఉగ్రమూఖలను తుది ముట్టించాలని భారత ప్రభుత్వానికి విన్నవించారు ఉగ్రదాడిలో వీరమరణం పొందిన మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామన్నారు.

## కాశ్మీర్ మృతులకు నివాళులర్పించిన ముస్లిం పౌరులు.




**సుల్తానాబాద్,( పెద్దపల్లి జిల్లా), ఏప్రిల్ 23, అక్షరం న్యూస్.**
కాశ్మీర్లో జరిగిన మారణ హోమాన్ని సుల్తానాబాద్ ముస్లిం సమాజపు పౌరులు ముక్త కంఠంతో ఖండించారు.బుధవారం రోజు కొవ్వొత్తుల ర్యాలీతో పట్టణం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మృతులకు నివాళులర్పించారు.మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమాయక పర్యాటకులను బలిగొన్న తీవ్ర వాదుల పై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్న వారెవరైనా ఎక్కడి వారైనా ఈ తీవ్ర వాదులను అంతం చేయాలని, ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ పట్టణ యువకులు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## పహల్గాం ఉగ్ర దాడి పాశావీక, అనాగరికమైన చర్య...

### – కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 /వైరా (అక్షరంన్యూస్)**



జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో అత్యంత క్రూరంగా దాడి చేసి 26 మంది భారత పౌరులను చంపేయడం అత్యంత కిరాతకమైన చర్య అని కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా ఖండిచాడు. సాధారణ పర్యాటకులే లక్ష్యంగా ఆర్మీ యూనిఫాంలో వచ్చి మతం అడిగి మరీ కాల్పులు జరిపి, దొరికిన వాళ్లను దొరికినట్లు పిట్టలను కాల్చినట్టు కాల్చి రక్తశక్తం చేసి మరణహోమం చేసిన మత ఉన్మాదుల చర్యలను పిరికిపంద చర్యగా అభివర్ణిస్తున్నామన్నారు. 26 మంది ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఉగ్రముఖలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. పాకిస్తాన్ కి చెందిన టెర్రరిస్ట్ గ్రూప్ పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. టెర్రర్ ఎటాకు యావత్ భారత్ ముక్తకంఠంతో ఖండిస్తోంది. మతం ముసుగులో హిందూ మతం అడిగి మరి చంపడం అత్యంత ఆటవీక చర్య. ఈ దాడి తీవ్రమైన దిగ్భ్రాంతికరం. ఇది అమానవీయ చర్య, క్షమించరానిది. ఉగ్రదాడులకు పాల్పడే వారిపై యావత్ దేశం ఐక్యంగా పోరాడుతుంది. జమ్మూ కాశ్మీర్ లో సాధారణ పరిస్థితి కొరకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలి. మతం ముసుగులో భారత్ పై దాడులు చేసే వారి పట్ల కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పగడ్బందీ చర్యలు చేపట్టాలని భారత ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## నూతన పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన

### పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 23 అక్షరం ప్రతినిధి**
కొండాపూర్ డివిజన్ పరిధిలోని గచ్చిబౌలిలో ప్రభుత్వ ప్రైమరీ %ఉ% హైస్కూల్ ఆవరణలో సీయస్ఆర్ నిధులు ద్వారా, 2 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో నూతన పాఠశాల భవన నిర్మాణం కొరకు జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఉపేందర్, పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక నాయకులతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ , కార్పొరేటర్ హమీద్ పటేల్, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, నీరుడి గణేష్ ముదిరాజ్, శ్రీనివాస్ చౌదరి, మంగళరాపు తిరుపతి పటేల్, నరసింహ సాగర్, బసవరాజు, లక్ష్మి బాయి, బుడుగు తిరుపతి రెడ్డి, తిరుపతి యాదవ్, స్వామి సాగర్, వెంకటి, షణ్ముఖ్, అధికారులు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్

### కమిటీ ఆధ్వర్యంలో జరగబోయే బైక్ ర్యాలీ విజయవంతం చేయండి

**కల్లూరు టీఎన్జీవో అధ్యక్షులు పెద్ద పుల్లయ్య, సిఐటియు నాయకులు వేణుగోపాల్**



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 /తల్లాడ (అక్షరంన్యూస్ )**
ఈనెల 25వ తేదీన ఖమ్మం జిల్లా ఐడిఓసి కార్యాలయము నుండి టీఎన్జీవో కార్యాలయం వరకు తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరగబోయే బైక్ ర్యాలీ గురించి తల్లాడ మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయం లోని ఉద్యోగులను కలిసి బైక్ ర్యాలీలో పాల్గొనవలసినదిగా .కల్లూరు టీఎన్జీవో అధ్యక్షులు పెద్ద పుల్లయ్య, సిఐటియు నాయకులు వేణుగోపాల్ తెలియజేశారు.బుధవారం తల్లాడ లోని తాసిల్దార్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయం గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఉద్యోగులందరును కలిసి ఈ యొక్క బైక్ ర్యాలీ ఉద్దేశం గురించి వివరిస్తూ ప్రభుత్వం నుండి ఉద్యోగులకు రావలసిన వివిధ రాయితీలను వెంటనే విడుదల చేయాలని కోరారు . ఈ యొక్క బైక్ ర్యాలీలో తల్లాడ కల్లూరు ఏనుకూరు మండలాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి గెజిటెడ్ మరియు నాన్ గెజిటెడ్ ఉద్యోగులందరూ తమ యొక్క ద్విచక్ర వాహనాలతో తప్పనిసరిగా ర్యాలీలో పాల్గొనవలసినదిగా విజ్ఞప్తి చేయడం జరిగినదిఈ యొక్క కార్యక్రమంలో తల్లాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సురేష్ ఏపీఓ పిటి నవ్య శ్రీ, సిహెచ్ఓ భాస్కర్, సూపరిండెంట్ వాణిశ్రీ, తల్లాడ గ్రామపంచాయతీ ఈవో కృష్ణారావు, మధుకర్ రెడ్డి ,చెంపల రాజు తదితరులు పాల్గొన్నారు.

# భూతల స్వర్గం కశ్మీర్ యాత్ర..

## ఆ మూడు జంటలకు తీరని శాపం..





కశ్మీర్ యాత్ర అంటేనే.. ప్రకృతి అందాలతో కనుల విందు చేసే ఆకర్షణీయమైన పచ్చిక బయళ్లు, మంచుతో కప్పబడిన పర్వత శిఖరాలు, చుట్టూ ఎత్తైన కొండలు.. ఆ కొండల మధ్య నదులు, సరస్సులు ఆకట్టుకుంటాయి. భారీ పైన్ వృక్షాల మధ్య మూడు వేల మీటర్ల ఎత్తులో ఉన్న బైసరన్లో సూర్యోదయం, సూర్యాస్తమయం చూడడానికి రెండు కళ్లు చాలవు అన్నట్లుగా ఆ ప్రకృతి రమణీయత ఎంతో కట్టిపడేస్తుంది. ఎంతో సుందరమైన ఈ ప్రదేశానికి లక్షలాది మంది పర్యాటకులు తరలివస్తుంటారు. కొత్తగా పెళ్లైన జంటలకు మినీ స్విట్జర్లాండ్గా ప్రసిద్ధి గాంచిన బైసరాన్ హనీమూన్కు హాట్స్పాట్. కానీ ఇప్పుడు ఆ హనీమూన్ స్పాట్.. తుపాకుల తూటాలతో దద్దరిల్లి.. బ్లడ్ మూన్గా మారింది. భూతల స్వర్గం కశ్మీర్ యాత్ర.. జీవితాంతం ఒక మధురానుభూతిగా మిగలాలని కోరుకుంటారు.. కానీ ఈ మూడు జంటలకు జీవితాంతం శాపని తీరంగా మారింది.విషాదాన్ని మిగిల్చిన హనీమూన్.. హర్యానాలోని కర్నాల్కు చెందిన నేవీ ఆఫీసర్ వినయ్ నర్వాల్(26)కు ఈ ఏడాది ఏప్రిల్ 16వ తేదీన వివాహమైంది. ఏప్రిల్ 19న విందు ఏర్పాటు చేశారు. ఇక తన భార్యతో కలిసి బైసరాన్కు హనీమూన్కు వెళ్లారు లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్. మంగళవారం మధ్యాహ్నం పచ్చిక బయళ్లపై సేద తీరుతూ.. చల్లని గాలులను ఆస్వాదిస్తూ.. ముచ్చటించుకుంటున్న ఆ జంటను ముష్కరులు చుట్టుముట్టారు. వినయ్పై ఉగ్రవాదులు తూటాల వర్షం కురిపించారు. దాంతో పచ్చిక బయళ్లపై రక్తపుటేరులు పారాయి. వినయ్ భార్య దిక్కుతోచని స్థితిలో దీనంగా ఉండిపోయింది. పెళ్లైన ఏడు రోజులకే భర్తను కోల్పోవడం ఆమెను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. వినయ్ కొచ్చిలో ఉద్యోగం చేస్తున్నారు.తీరిక దొరికిందని వెళ్లారు..ఉత్తరప్రదేశ్ కాన్పూర్కు చెందిన శుభం ద్వివేది కూడా కొత్త పెళ్లి కొడుకే. ఈయనకు ఈ ఏడాది ఫిబ్రవరి 12న పెళ్లైంది. బిజీ లైఫ్లో ఉన్న ద్వివేది.. ఇప్పటి వరకు ఎలాంటి పర్యటనకు తన భార్యతో కలిసి వెళ్లలేదు. తీరిక దొరకడంతో.. ఇటీవలే తన భార్యతో కలిసి కశ్మీర్ యాత్రకు వెళ్లాడు శుభం. బైసరాన్లో గడుపుతున్న శుభం దంపతులను ఉగ్రవాదులు టార్గెట్ చేశారు. భార్యను వదిలేసి శుభంపై ఉగ్రమూకలు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. దీంతో శుభం ప్రాణాలు కోల్పోయాడు. అయితే శుభంను మరి పేరు అడిగి కాల్చి చంపినట్లు ఆయన భార్య తెలిపారు.స్వదేశానికి వచ్చి ఉగ్రమూకలకు బలై..%బితన్ అధికారి.. ఈయన పశ్చిమ బెంగాల్కు చెందిన వ్యక్తి. టీసీఎస్ ఉద్యోగి అయిన బితన్.. అమెరికాలోని ఫ్లోరిడాలో స్థిరపడ్డారు. తన భార్య సోహిని, మూడేళ్ల కుమారుడితో కలిసి ఏప్రిల్ 8న బితన్ స్వదేశానికి వచ్చారు. ఇక కశ్మీర్ చుట్టేద్దామని చెప్పి గత వారం.. కశ్మీర్ యాత్రకు వెళ్లారు. బైసరాన్లో తన భార్యాకుమారులతో సేద తీరుతున్న బితన్పై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. బితన్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. భర్తను కోల్పోయిన సోహిని, ఆమె కుమారుడు గుండెలవిసేలా రోదించారు.

## పెహల్గామ్ ఉగ్రదాడి.. పాక్ ఆర్మీ చీఫ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలే కారణమా..?






కశ్మీర్లోని పెహల్గామ్లో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడిన విషయం తెలిసిందే. మినీ స్విట్జర్లాండ్గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యాటకులపై అడవిలో నుంచి హఠాత్తుగా ప్రత్యక్షమైన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మహిళలు, పిల్లలను వదిలిపెట్టి కంటికి కనిపించిన పురుషులను కాల్చుకుంటూ పోయారు. ఈ దాడిలో సుమారు 28 మంది టూరిస్ట్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందనే అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి.
ఇటీవల ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ చేసిన రెచ్చగొట్టే ప్రసంగమే ఈ దాడికి పురిగొల్పిందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఆయన ప్రసంగం తర్వాతే పెహల్గామ్లో పర్యాటకులపై విచక్షణ రహితంగా దాడి జరగడం ఈ వాదనలకు బలం చేకూరుస్తోంది. అదే సమయంలో పాక్ వాయుసేనకు చెందిన రవాణ, నిఘా విమానాలు కరాచీ నుంచి లాహోర్, రావల్పిండి బేస్లకు తరలించడం అనుమానాలను మరింత బలపరుస్తోంది. పాక్ ఆర్మీ చీఫ్ అసీమ్.. భారత్ను లక్ష్యంగా చేసుకొని ఉగ్రమూకలను ఉసిగొల్పుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.
కశ్మీర్ మా జీవనాడి..కాగా, ఈనెల 17వ తేదీన ఇస్లామాబాద్లో ఓ కార్యక్రమంలో విదేశాల్లోని పాకిస్థానీయులను ఉద్దేశించి పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ మాట్లాడారు. 1947లో పాకిస్థాన్ పుట్టుకకు దారితీసిన రెండు దేశాల సిద్ధాంతాన్ని ఆయన సమర్థించారు. జమ్ముకశ్మీర్పై కొనసాగుతున్న దీర్ఘకాల వైరాన్ని పునరుద్ఘాటించారు. కశ్మీర్ తమ జీవనాడి అని, దానిని మరిచిపోలేమంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. 'మా వైఖరి సుస్పష్టం. కశ్మీర్ మా జీవనాడి. దానిని మరిచిపోలేం. కశ్మీర్ సోదరులను వారి వీరోచిత పోరాటంలో మేం వదిలేయలేం' అని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా హిందువులు, ముస్లింల మధ్య విభేదాలను ఆయన ప్రస్తావించారు. 'హిందువుల కంటే మనం భిన్నమని మన పూర్వీకులు నమ్మేవారు. మన మతం వేరు. మన ఆచారాలు వేరు. మన సంప్రదాయాలు వేరు. మన ఆలోచనలు వేరు. మన ఆశయాలు వేరు. రెండు దేశాల సిద్ధాంతానికి ఇదే పునాది. మనం ఒకటి కాదు రెండు దేశాలు అనే నమ్మకంతో ఇది ఏర్పడింది' అని అన్నారు. ఆయన వ్యాఖ్యలపై భారత్ ఘాటుగా స్పందిస్తూ విదేశీ భూభాగం జీవనాడి ఎలా అవుతుందని, ముందు పీఓకేను ఖాళీ చేయాలని బదులిచ్చింది.
పెహల్గామ్ నరమేధానికి ప్రధాన సూత్రధారి ఇతనే..!%ఖుంఫ్స్మెతీ ఏఱఎమిఱం౯ఐతీ% ఎ జమ్ము కశ్మీర్లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్గామ్ ఉగ్రదాడి వెనుక పాకిస్తాన్కు చెందిన నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా టాప్ కమాండర్ (%ఖుంఫ్స్మెతీ ఏఱఎమిఱం౯ఐతీ%) హస్తం ఉన్నట్లు తెలిసింది. ఈ మారణహోమానికి ప్రధాన సూత్రధారిగా సైఫుల్లా కసూరి అలియాస్ ఖలీద్ను గుర్తించారు. ఉగ్రదాడికి అతడే ప్లాన్ చేసినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి.పాక్లోని పంజాబ్ ప్రావిన్స్కు చెందిన ఖలీద్కు కరుడుగట్టిన ఉగ్రవాదిగా ఎన్ఐఏ పేర్కొంది. ప్రస్తుతం అతడు ఇస్లామాబాద్ కేంద్రంగా ఉగ్రకార్యకలాపాలు చేపడుతున్నట్లు సమాచారం. ఐఎస్ఐ, పాక్ ఆర్మీతో ఇతడికి సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు సమాచారం. ఖలీద్తోపాటు ఈ దాడికి ప్లాన్ చేసిన వారిలో పీఓకేకి చెందిన ఇద్దరు వ్యక్తులు హస్తం ఉందని నిఘా సంస్థలు గుర్తించినట్లు జాతీయ మీడియా పేర్కొంది.మంగళవారం మధ్యాహ్నం సమయంలో మినీ స్విట్జర్లాండ్గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యాటకులపై అడవిలో నుంచి హఠాత్తుగా ప్రత్యక్షమైన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మహిళలు, పిల్లలను వదిలిపెట్టి కంటికి కనిపించిన పురుషులను కాల్చుకుంటూ పోయారు. ఈ దాడిలో సుమారు 28 మంది టూరిస్ట్లు ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు, నలుగురు ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.
ఎరోవైపు ఉగ్రదాడి ఘటన ప్రాంతానికి చేరుకున్న జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. మరోవైపు ఈ నరమేధానికి పాల్పడిన నలుగురు ఉగ్రవాదుల ఫొటోను భద్రతా సంస్థ తాజాగా విడుదల చేసింది. అందులో ముగ్గురి పేర్లు ఆసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబు తల్హాగా గుర్తించారు. ఆసిఫ్ ఫౌజీ పాక్ ఆర్మీ రిటైర్డ్ జవాన్గా దర్యాప్తు సంస్థ గుర్తించింది. ఈ నలుగురు పాక్కు చెందిన లష్కరే తోయిబాతో సంబంధాలు కలిగి ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు ఊటంకిస్తూ జాతీయ మీడియాలో పలు కథనాలు వస్తున్నాయి. నలుగురిలో ఇద్దరు విదేశీయులుగా భావిస్తున్నారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిలో పాక్ ఆర్మీ రిటైర్డ్ జవాన్ ఉండటంతో.. ఈ దాడి వెనుక పాక్ కుట్ర ఉన్నట్లు బట్టబయలైంది. ఉగ్రదాడి జరిగిన ప్రాంతానికి చేరుకున్న ఎన్ఐఏ బృందం ముష్కరులు వాడిన భాష, ఇతర వివరాలను ప్రత్యక్ష సాక్షుల నుంచి సేకరించారు. టెర్రరిస్టులు దాడి సమయంలో పష్తూన్ భాషలో మాట్లాడినట్లు గుర్తించారు. ఈ నలుగురు ముష్కరులు మరో ముగ్గురు స్థానికులు సహకరించినట్లు తేలింది.

# ఇది ఏ రకమైన యుద్ధం..

## మతం పేరుతో అమాయకులను చంపడం దారుణం..!







కశ్మీర్లోని పహల్గామ్ సమీపంలోని బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడిని యావత్ ప్రపంచం ఖండిస్తోంది. పర్యాటకులను పొట్టనబెట్టుకున్న ముష్కరులను వదిలేయొద్దని ముక్తకంఠంతో నినదిస్తున్నారు. ఈ క్రమంలోనే భారత క్రికెటర్లు పలువురు ఇప్పటికే ఎక్స్ వేదికగా పహల్గామ్ దాడిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ పోస్టులు పెట్టారు. పేసర్ మహ్మద్ సిరాజ్ సైతం తన ఆవేదనను పంచుకున్నాడు. ఇది అసలు విరకమైన యుద్ధం. మనుషుల ప్రాణాలకు విలువన్నదే లేకుండా పోయింది అంటూ స్పీడ్స్టర్ తన ఎక్స్ పోస్ట్లో రాసుకొచ్చాడు. 'పహల్గామ్లో ఉగ్రవాదులు జరిపిన భయంకరమైన దాడి గురించి తెలిసి షాకయ్యాను. మతం పేరుతో అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకోవడం, వాళ్లను చంపడం అనేది హేయమైన చర్య. ఇలాంటి క్రూరమైన చర్యలను ఏ సిద్ధాంతమూ అంగీకరించదు. ఇది ఏ రకమైన యుద్ధం. మనుషుల ప్రాణాలకు ఎలాంటి విలువ లేకుండా పోతోంది. పహల్గామ్ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల్లో నిండిన విషాదం.. వాళ్లు పడుతున్న బాధను నేను ఊహించలేకపోతున్నాను' అని సిరాజ్ తన ఆక్రోశాన్ని, ఆవేదనను వెల్లగక్కాడు. గుండె తరుక్కుపోతోంది.. పెహల్గామ్ ఉగ్రదాడిలో ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు టీమిండియా క్రికెటర్లు సంతాపం తెలియజేస్తున్నారు. మాజీ ఆటగాడు సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, శుభ్మన్ గిల్లు దాడిని ఖండిస్తూ ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. పెహల్గామ్ దాడి గురించి వింటే గుండె తరుక్కుపోతోందని, బాధిత కుటుంబాల పట్ల సానుభూతి ప్రకటిస్తున్నామని, ఈ దేశంలో ఇలాంటి హింసకు చోటు లేదు అని శుభమన్ గిల్ తన పోస్టులో పేర్కొన్నాడు. కశ్మీర్ ఉగ్రదాడిని ఖండిస్తున్నానని, బాధిత కుటుంబాలు తేరుకోవాలని ఆశిస్తున్నట్లు రాహుల్ తెలిపాడు. స్పృహ లేని హింసకు అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, బాధిత కుటుంబ సభ్యుల తరుపున ప్రార్థిస్తున్నట్లు అనిల్ కుంబ్లే తెలిపారు. ఉగ్రదాడిలో మరణించిన వాళ్లకు సంతాపంగా సన్రైజర్స్, ముంబై ఇండియన్స్ మ్యాచ్ సందర్భంగా ఆటగాళ్లు భుజాలకు నల్లరిబ్బన్లతో బరిలోకి దిగనున్నారు.




# భవీశ్ అగర్వాల్ ట్వీట్.. ఆ రెండు కంపెనీలను ఉద్దేశించేనా?



విద్యుత్ వాహనాల తయారీలోకి కాస్త ఆలస్యంగా అడుగుపెట్టినా.. తనదైన మార్కెటింగ్ వ్యూహంతో దూసుకెళుతోంది ఓలా ఎలక్ట్రిక్.విద్యుత్ వాహన విక్రయాల్లో మార్కెట్లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ధర విషయంలోనూ పెట్రోల్‌తో నడిచే వాహనాలకు పోటీ ఇచ్చేందుకు ఎస్ 1 ఎయిర్ పేరిట తక్కువ ధరలో విద్యుత్ స్కూటర్‌ను ఆ సంస్థ తీసుకొచ్చింది. ఓ విధంగా పెట్రోల్‌తో నడిచే వాహనాలకు తాము ప్రత్యామ్నాయం కావాలని ఆ కంపెనీ ఆశిస్తోంది. పలు సందర్భాల్లో చమురుతో నడిచే వాహనాలకు కాలం చెల్లిందంటూ ఆ కంపెనీ సీఈఓ భవీశ్ అగర్వాల్ పేర్కొన్నారు. తాజాగా ఆయనో ట్వీట్ చేశారు. రెండు ప్రధాన ఆటోమొబైల్ కంపెనీలనుద్దేశించే ఈ ట్వీట్ చేసినట్లు తెలుస్తోంది."విదేశీ కంపెనీలకు చెందిన మోటార్ సైకిళ్లను దేశీయంగా తయారు చేసేందుకు మళ్లీ కొన్ని భారత కంపెనీలు ఎందుకు ముందుకొస్తున్నాయో తనకు అర్థం కావడం లేదు' అంటూ భవీశ్ అగర్వాల్ గురువారం ట్వీట్ చేశారు. ఎలక్ట్రిక్ విద్యుత్ వాహనాల తయారీలో ముందుకెళుతున్నామని, ప్రపంచానికి మేకిన్ ఇండియా విద్యుత్ వాహనాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుతామని ఆశాభావం వ్యక్తంచేశారు. అయితే, భవీశ్ చేసిన ఈ ట్వీట్ హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటోను ఉద్దేశించేనని తెలుస్తోంది. హీరో మోటోకార్ప్ ఇటీవల అమెరికాకు చెందిన హార్లే డేవిడ్‌సన్‌తో కలిసి దేశీయంగా తయారు చేసిన %శ%440 మోటార్ సైకిల్‌ను ఇటీవల రూ.2.29 లక్షలకే విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ బైక్ బుకింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. మరోవైపు బజాజ్ ఆటో ట్రయంఫ్‌తో కలిసి స్పీడ్ 400ను లాంచ్ చేసింది. దీని ధరను రూ.2.33 లక్షలుగా పేర్కొంది. హార్లే, ట్రయంఫ్.. రెండూ విదేశాలకు చెందిన కంపెనీలే కావడంతో భవీశ్ చేసిన ట్వీట్ వీటి గురించేనని ట్విటర్ యూజర్లు చర్చించుకుంటున్నారు. దీనిపై తమ అభిప్రాయాలను సైతం వెలిబుచ్చారు. 'భవిష్యత్‌లో ఇవే కంపెనీలు అంతర్జాతీయ బ్రాండ్లను కొనుగోలు చేయొచ్చేమో' అంటూ ఓ యూజర్ రాసుకొచ్చాడు. "ఈవీలదే భవిష్యత్.. అంత మాత్రన పెట్రోల్ ఇంజిన్ల పూర్తిగా కనుమరుగైపోతాయను కోవడం భ్రమేనని' మరో యూజర్ రాసుకొచ్చారు.

## టాటాల ఐఫోన్ త్వరలోనే.. విస్ట్రన్ కొనుగోలు కొలిక్కి!



దేశంలో కొన్నేళ్లుగా ఐఫోన్ల తయారీ జరుగుతున్నా.. తైవాన్‌కు చెందిన కంపెనీలే చేపడుతున్నాయి. దేశీయ కంపెనీలేవీ తయారు చేయడం లేదన్న వెలితి ఉండేది.కానీ త్వరలో ఆ లోటు తీరనుంది. ప్రముఖ వ్యాపార దిగ్గజం టాటా గ్రూప్ ఐఫోన్ల అసెంబ్లింగ్‌లోకి దిగనుంది. ఏడాదిగా తైవాన్ సంస్థ విస్ట్రన్ కార్ప్ కొనుగోలుకు టాటాలు జరుపుతున్న చర్చలు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలిసింది. ఆగస్టులో ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.తైవాన్ సంస్థ విస్ట్రన్ కార్ప్ దేశీయంగా కర్ణాటకలో ఐఫోన్లను తయారు చేస్తోంది. ఐఫోన్ల తయారీలోకి అడుగుపెట్టాలని నిర్ణయించిన టాటా గ్రూప్.. విస్ట్రన్ కార్ప్‌తో ఏడాదిగా చర్చలు జరిపింది. తొలుత జాయింట్ వెంచర్ ఏర్పాటు చేస్తారని వార్తలు వచ్చినప్పటికీ.. తర్వాత కొనుగోలుకే టాటా కంపెనీ మొగ్గు చూపినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో 600 మిలియన్ డాలర్ల విలువకు విస్ట్రన్ యూనిట్ కొనుగోలు ప్రక్రియ కొలిక్కి వచ్చిందని సంబంధిత వర్గాలు తెలిపాయి.ప్రస్తుతం ఈ ఫ్యాక్టరీలో ఐఫోన్ 14 మోడల్ అసెంబ్లింగ్‌ను చేపడుతున్నారు. సుమారు 10 వేల మంది పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహకాలతో ఐఫోన్ల తయారీని పెంచుకుంటూ వచ్చిన విస్ట్రన్ కార్ప్.. 2023 మార్చి నాటికి 1.8 బిలియన్ డాలర్లు విలువైన ఐఫోన్లను సరఫరా చేయాలని నిర్ణయించింది. వచ్చే ఏడాది కల్లా శ్రామిక శక్తిని సైతం మూడింతలు చేయాలని విస్ట్రన్ కార్పొరేషన్ పేర్కొంది. కొనుగోలు అనంతరం భారత్ నుంచి విస్ట్రన్ నిష్క్రమణ అనంతరం టాటా గ్రూప్ ఈ హామీలను కొనసాగించనుందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. తాజా పరిణామం పట్ల టాటా గ్రూప్, విస్ట్రన్, యాపిల్ స్పందించలేదు. దేశీయంగా తయారీని ప్రోత్సహించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను ఇస్తోంది. దీనికి తోడు చైనా నుంచి ఐఫోన్ల ఉత్పత్తిని కొంతమేరయినా తరలించాలని యాపిల్ సైతం నిర్ణయించింది. ఈ క్రమంలోనే టాటా గ్రూప్ ఐఫోన్ల అసెంబ్లింగ్‌కు ముందుకొచ్చింది. ఇది కార్యరూపం దాలిస్తే ఐఫోన్లను తయారుచేసే తొలి భారత కంపెనీగా టాటా గ్రూప్ నిలవనుంది. ప్రస్తుతం టాటా గ్రూప్ ఉప్పు నుంచి ఐటీ సేవల వరకు వివిధ రంగాల్లో ఉంది. ఐఫోన్ల అసెంబ్లింగ్ ద్వారా కొత్త రంగంలోకి అడుగు పెట్టనుంది.

## 2075 నాటికి అమెరికాను దాటనున్న




దిల్లీ: సవాళ్లను అధిగమించి భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అడుగులు వేస్తోంది. రానున్న 50 ఏళ్లలో భారత జీడీపీ మరింత వేగంగా వృద్ధి నమోదు చేసే అవకాశముందని ప్రముఖ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది.2075 నాటికి భారత్.. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక శక్తి గా అవతరించనుందని పేర్కొంది. అమెరికాను దాటేసి ఈ ఘనత సాధిస్తుందని తెలిపింది. అప్పటికి భారత ఆర్థిక వ్యవస్థ 52.5 ట్రిలియన్ డాలర్లకు చేరుకుని.. చైనా తర్వాతి స్థానంలో ఉంటుందని అంచనా వేసింది.దీనిపై గోల్డ్‌మన్ శాక్స్ రీసెర్చ్‌కు చెందిన భారత ఆర్థికవేత్త శాంతను సేన్‌గుప్తా మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభా సామర్థ్యాన్ని వినియోగించుకోవడానికి భారత్‌కు కీలక అవకాశాలున్నాయని తెలిపారు. శ్రామిక శక్తిలో భాగస్వామ్యాన్ని పెంచడం, ప్రతిభ కలిగిన యువతకు శిక్షణ, నైపుణ్యాలను కల్పించడంపై భారత్ దృష్టిపెట్టాలన్నారు. "రానున్న రెండు దశాబ్దాల్లో.. భారత్ ఇతర దేశాలపై ఆధారపడటం మరింత తగ్గుతుంది. తయారీ సామర్థ్యాన్ని, మౌలిక సదుపాయాలు, సేవలను పెంచుకోవడంలో భారత గణనీయమైన వృద్ధిని సాధిస్తుంది" అని గోల్డ్‌మన్ శాక్స్ నివేదిక వెల్లడించింది."సాంకేతికత, సృజనాత్మకతలో భారత్ ఊహించిన దానికంటే అధిక పురోగతి సాధించింది. అయితే, జీడీపీ వృద్ధికి అదొక్కటే సరిపోదు. జీడీపీ వృద్ధిలో మూలధన పెట్టుబడులు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రస్తుతం భారత్ ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గుతుండటమే గాక.. తలసరి ఆదాయాలు పెరుగుతున్నాయి. ఆర్థిక రంగం వృద్ధి నమోదు చేస్తోంది. ఇవన్నీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి" అని నివేదిక అభిప్రాయపడింది.




## మొక్కలకు వంటింటి బంగారం



పెరటి మొక్కలకు పోషకాలు అందించే వంటింటి వ్యర్థాలను బంగారంతో పోలుస్తారు నిపుణులు. వీటిని తగిన రీతిలో నిల్వచేసి ఎరువులా మార్చగలిగితే సేంద్రియ పద్ధతిలో కూరగాయల పెంపకానికి ఎంచక్కా వినియోగించొచ్చు. వ్యర్థాలు మట్టిని పోషక భరితంగా మారుస్తాయి. వీటిలోనూ రెండు రకాలుంటాయి. రంపపు పొడి, రాలిన ఆకులు, కొమ్మలు, బూడిద బ్రౌన్ వేస్ట్‌కాగా, గడ్డి మొక్కలు, పండ్ల తొక్కలు, కాఫీ పొడి, కూరగాయల వ్యర్థాలు వంటివి గ్రీన్ వేస్ట్. ఈ రెండు రకాల వ్యర్థాలను నీరు, పేడ, మట్టితో కలిపి సరైన రీతిలో నిల్వ చేస్తే వీటిలోని బ్యాక్టీరియా, ఫంగై, మైక్రో ఆర్గానిజమ్స్ వంటివన్నీ కలిసి సేంద్రియ ఎరువును తయారు చేస్తాయి. గింజల తొక్కలు, కూరగాయల తొక్కలు, టీబ్యాగులు, ఆకులు, కాగితాలు లేదా కార్డ్‌బోర్డు, చనిపోయిన మొక్కల వ్యర్థాలు, మిగిలిన ఆహారాన్ని మాత్రమే ఎరువు తయారీకి ఉపయోగించాలి. అలా కాక మిగిలిన మాంసాహారం, చేపముళ్లు, పాల ఉత్పత్తులు, నూనెలు వంటివి వేస్తే మొక్కలకు హాని చేస్తాయి.రెండు రకాలుగా..ముందుగా తడి, పొడిని వేరుచేయాలి. కూరగాయలు, పండ్ల తొక్కలు, కోడిగుడ్ల పెంకులు, మిగిలిన ఆహారం, వడలిన పువ్వులు వంటివన్నీ తడిచెత్త. రాలి ఎండిన ఆకులు, పాత కాగి తాలు, కొమ్మలు, ఎండిన మొక్కలు, బూడిద, కోకోపీట్ వంటివన్నీ పొడి చెత్త. ఎరువు తయారీకి ఇండోర్ లేదా పెరట్లో ఓ ప్రాంతాన్ని ఎంపిక చేసుకోండి. ఇండోర్ అయితే మట్టి లేదా ప్లాస్టిక్ తొట్టె తీసుకొని దాని అడుగున రంధ్రాన్ని పొడి ఆకులతో కప్పేయాలి. తర్వాత కొంత మట్టిని ఒక పొరగా వేసి దానిపై తడి, పొడి వ్యర్థాలను పొరలు పొరలుగా వేస్తూ నీటిని చల్లాలి. తొట్టె నిండాక పైన మ ట్టి కప్పాలి. ఆరుబయటైతే ముందుగా పొడిగా, నీడగా ఉండే ప్రాంతాన్ని ఎంచు కొని గొయ్యి తీసి వ్యర్థాలు వేసి మట్టితో మూసేయాలి. ఈ ప్రాంతానికి చెమ్మ అందుతూ ఉంటే చాలు. మూడు నాలుగు వారాల్లోపు సేంద్రియ ఎరువు తయారవుతుంది. దీన్ని మొక్కలకు అందిస్తే ఆరోగ్యంగా ఎదుగుతాయి. పెరట్లోనే కూరగాయలను పెంచడమే కాదు, కుటుంబ ఆరోగ్యాన్నీ సంరక్షించుకోవచ్చు.

## శరీరాన్ని డీటాక్స్

సంక్రాంతికి స్వీటు, హాటు అని తేడా లేకుండా.. వివిధ రకాల స్పెషల్ వంటకాలు టేస్ట్ చేసే ఉంటారు కదూ..! ఇలాంటి విందు భోజనం ఆరంగించేటప్పుడు బాగానే ఉంటుంది..కానీ అమితంగా లాగిస్తే మాత్రం అజీర్తి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఎదుర్కోక తప్పదు. ఏదేమైనా ఇలాంటి ప్రత్యేక వంటకాల ద్వారా ఎంతో కొంత మొత్తంలో కొవ్వులు, చక్కెరలు వంటివి మన శరీరంలోకి చేరిపోతాయి. నిజానికి ఇవి మన శరీరానికి మంచి కంటే చెడే ఎక్కువ చేస్తాయి. కాబట్టి మన శరీరంలో చేరిన ఇలాంటి విషతుల్యాలను తొలగించుకొని తిరిగి సాధారణ ఆహార నియమాలకు అలవాటు పడాలంటే కొన్ని చిట్కాలు పాటించక తప్పదంటున్నారు నిపుణులు.

**మరుసటి రోజే..!**

సంక్రాంతి లాంటి పండగలు, ప్రత్యేక సందర్భాల్లో స్వీట్స్ ఎక్కువగా లాగిస్తుంటాం. తద్వారా ఆ మరుసటి రోజు కూడా వాటి పైకే మనసు లాగుతుంది. అలాగని మళ్లీ అవే తింటే లేనిపోని అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇలాంటి కోరికల్ని తగ్గించుకోవాలంటే సీజనల్ పండ్లు తీసుకోవాలి. ఇవీ నోటికి తియ్యదనాన్ని అందిస్తాయి. ఇక చక్కెర తినాలనిపిస్తే దానికి బదులుగా కొద్దిగా దాల్చిన చెక్క ముక్క లేదంటే జాజికాయ నోట్లో వేసుకుంటే మనసు సంతృప్తి పడుతుంది.. ఆరోగ్యమూ మన సొంతమవుతుంది. బంధువులిళ్లకు వెళ్లినప్పుడు కాదనలేక కాఫీ, టీలు ఎక్కువగా తాగేస్తుంటాం. వాటి ద్వారా చేరిన కెఫీన్‌ని బయటికి పంపించేయాలంటే నిమ్మరసం కలిపిన నీళ్లు, కొబ్బరి నీళ్లు, సూప్స్, గంజి.. వంటివి చక్కటి ఎంపిక. శరీరంలోని విషతుల్యాలను తొలగించడానికి వ్యాయామమూ సహకరిస్తుంది. కాబట్టి రోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయడం మంచిది. తద్వారా శరీరంలోని మలినాలు చెమట రూపంలో బయటికి వెళ్లిపోతాయి. అలాగే ఆరోగ్యమూ సొంతమవుతుంది.



మనం ఉదయాన్నే తీసుకునే అల్పాహారం ఆ రోజుకంతటికీ కావాల్సిన శక్తిని మన శరీరానికి అందిస్తుంది.. మనల్ని మరింత ఉత్సాహంగా మారుస్తుంది. అలాగని పండక్కి చేసిన స్వీట్స్, పిండి వంటలు మళ్లీ తింటానంటే కుదరదు. వాటికి బదులుగా పోహా, ఉప్మా, ఇడ్లీ, దోసె.. వంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలే తీసుకోవాలి. అంతేకాదు.. అల్పాహారం మానేయడం కూడా అస్సలు మంచిది కాదు.. ఎందుకంటే అలా చేస్తే మరింత ఆకలేసి ఏది పడితే అది తినేస్తాం.. దీనివల్ల బరువు పెరిగే అవకాశం కూడా ఉంది. ప్రత్యేక సందర్భాల్లో లేట్ నైట్ డిన్నర్స్ మామూలే. అలాగని రోజూ ఆలస్యంగానే తింటామంటే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి పడుకోవడానికి రెండు గంటల ముందే భోంచేసేయాలి. అది కూడా తేలిగ్గా జీర్ణమయ్యే పదార్థాలతోనే! ఇలా చేయడం వల్ల జీర్ణవ్యవస్థపై ప్రభావం పడకుండా ఉంటుంది.. అంతేకాదు.. రక్తంలో చక్కెర స్థాయులు కూడా అదుపులో ఉంటాయి. గబగబా తినేయడం కాకుండా నెమ్మదిగా, ఆహారాన్ని బాగా నమిలి తినాలి. అప్పుడే వాటి రుచిని ఆస్వాదించడంతో పాటు ఎక్కువసేపు ఆకలేయకుండా కూడా ఉంటుంది.



వేళ్లకు ఉంగరాలు, నఖ సౌందర్యానికి రంగులు వేసినంత మాత్రాన చేతికి అందం రాదు. ముంజేతులు మెరుపు లీనితేనే.. మిగతావన్నీ మరింత ఆకర్షణీయంగా కనిపిస్తాయి.వంటింటి పదార్థాలతోనే ముంజే తులను తళుక్కుమనేలా చేసుకోవచ్చంటున్నారు చర్మ సౌందర్య నిపుణులు.విటమిన్ ఈ..చర్మంపై పేరుకొన్న మృత కణా లను తొలగించడానికి విటమిన్ ఈ మసాజ్ మంచి ప్రయోజ నాన్నిస్తుంది. రెండు చెంచాల బ్రౌన్ షుగర్‌కు అయిదారు చుక్కల విటమిన్ ఈ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని రాసి 2, 3 నిమిషాలు స్క్రబ్ చేసి కడిగితే చాలు. చర్మం కాంతులీనుతుంది. చక్కెరతో..చెంచా చొప్పున కొబ్బరినూనె, తేనె కలిపిన మిశ్రమానికి పావు కప్పు చొప్పున చక్కెర, సీసాల్ట్, అయిదారు చుక్కల నిమ్మరసం వేయాలి. మరోసారి బాగా కలిపి ఈ మిశ్రమాన్ని ముంజేతులకు రాసి మూడునాలుగు నిమిషాల తర్వాత శుభ్రం చేయాలి. పొడారి, నల్లబడిన చర్మం మృదువుగా, మెరిసేలా మారుతుంది.

కాఫీపొడితో..చర్మాన్ని పూర్వపుస్థితికి తీసుకొచ్చి మెరిసేలా కాఫీపొడి చేయగలదు. మూడు చెంచాల కాఫీ పొడి, రెండు చెంచాల కొబ్బరినూనె, చెంచా చక్కెర కలిపిన మిశ్రమాన్ని ముంజేతులకు రాసి మృదువుగా రుద్దాలి. ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో కడిగితేచాలు.చేతుల చర్మంపై చేరే మురికిని ఎప్పటికప్పుడు తొలగించకపోతే ముంజేతులు, వేళ్ల కణుపుల వద్ద నలుపు దనంతోపాటు పొడిబారినట్లు మారుతుంది. ఈ మురికిని స్క్రబ్బింగ్‌తో పోగొట్టొచ్చు.

దీని కోసం... కప్పు ఎప్సమ్ సాల్ట్‌లో కప్పు ఆలివ్ లేదా గ్రేప్ సీడ్ ఆయిల్‌ను కలిపిన మిశ్రమాన్ని ముంజేతులకు రాసి రెండుమూడు నిమిషాలు మృదువుగా స్క్రబ్ చేసి కడిగితే చాలు. చర్మమంతా మృదువుగా, మెరుపులీనుతుంది. అల్లంతో..100 గ్రాముల అల్లంను చెంచా కొబ్బరినూనె కలిపిన పావుకప్పు నీటిలో వేసి బా గా మరిగించి చల్లార్చి వడకట్టాలి. నీటిలో నాన బెట్టి మిక్సీలో వేసిన 3,4 బాదం పప్పుల మిశ్రమాన్ని ముందుగా వడకట్టి ఉంచిన అల్లం నీటికి కలపాలి. ఇందులో చెంచా చక్కెరవేసి ముంజేతులకు రాసి స్క్రబ్ చేసి ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే చాలు. చర్మం మృదుత్వాన్ని సంతరించుకుంటుంది.

# మతోన్మాద ఉగ్రవాదాన్ని ఖండించండి..






- సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్
- కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి సిపిఐ ఆధ్వర్యంలో ఘన నివాళి..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్)

భారతదేశంలో మత ఉన్మాద ఉగ్రవాదాన్ని ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. బుధవారం కొత్త బస్టాండ్ సెంటర్లో మంగళవారం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని అనంతనాగ్ జిల్లాలో జరిగిన ఉగ్రవాద దాడిల్లో మృతి చెందిన మృతులకు సిపిఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కొవ్వొత్తుల ర్యాలీలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ ర్యాలీని ఉద్దేశించి దండి సురేష్ మాట్లాడుతూ ప్రపంచంలో రోజురోజుకీ మతవిద్వేషాలు పెరిగిపోతున్నాయన్నారు. ముఖ్యంగా మన దేశంలో మత ఉన్మాదం పెట్రేగిపోతుందన్నారు. మతం పేరుతో జరిగే ఏ ఉన్మాదానైనా సరే వ్యతిరేకించాల్సిందేనన్నారు. అది ఇస్లామిక్ ఉగ్రవాదమైన, హిందూ మతోన్మాదమైన, క్రిస్టియన్ మారనకాండ అయినా కమ్యూనిస్టులుగా తాము కచ్చితంగా వ్యతిరేకిస్తామన్నారు. సిపిఐ ఏ మతానికి వ్యతిరేకం కాదని, మతం పేరుతో జరిగే ఉన్మాదానికి, మూడత్వానికి వ్యతిరేకం అన్నారు. 2019 వ సంవత్సరంలో పుల్వామాలో జరిగిన దాడి కి సంబంధించి ఇంతవరకు ఆధారాలు కనిపెట్టకపోవడం కేంద్ర ప్రభుత్వ చేతకానితనం కనపడుతుందన్నారు. ఇంతవరకు ఆ ఘటనకు సంబంధించిన బాధ్యులు ఎవరనేది, సంస్థ ఏది అనేది కూడా తీర్చలేక పోవడం దురదృష్టకరమన్నారు. మతం పేరుతో భారతదేశం లోని అమాయకులను చంపుతుంటే వ్యతిరేకించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజకీయాలకు మతాన్ని పులమటం, ఎన్నికల సమయంలో కొన్ని మతాలను ఉద్దేశించి ఉద్దేశ ప్రసంగాలు చేయటం కారణంగా మత ఉన్మాదం రేకెత్తిందని ఆయన అభిప్రాయపడ్డారు. పరమత సహనాన్ని పాటించే భారత్ లాంటి దేశంలో మతాల పేరుతో ఉన్మాదాలు జరగటం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి మతోన్మాదులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. అదే క్రమంలో బిజెపి నాయకులు, ఎంపీలు, మంత్రులు మతోన్మాదాన్ని రేకెత్తించేలా మాట్లాడటం కూడా నిషేధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మతోన్మాదుల దాడిలో మరణించిన అమరవీరులకు భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా సమితి తరపున ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేస్తూ నివాళులర్పించారు. లిఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి ఎర్ర బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, మెడకంటి వెంకటరెడ్డి, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, జిల్లా సమితి సభ్యులు యానాల సాంబశివరెడ్డి, ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు తాటి నిర్మల, మల కొండయ్య, యువకులు,విద్యార్థులిలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవి విరమణ సన్మానం



సంగారెడ్డి/అందోల్/ఏప్రిల్ 23/అక్షరం న్యూస్ %-:

%రాయికోడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ ఇటీవలే మండల విద్యాధికారిగా నియమితులైన వడ్డే అంజయ్య సార్ ఈ నెల 30 నాడు ఉద్యోగ పదవి విరమణ చేస్తున్న సందర్భంగా మంగళవారం నాడు పాటిల్ ఫంక్షన్ హాల్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో అతిథులుగా జిల్లా విద్య శాఖ అధికారులు మండల అదికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేసి అలరించారు. అదేవిధంగా పలువురు మాట్లాడుతూ ఈ నెలలో ఉద్యోగ పదవీ విరమణ చేస్తున్న అంజయ్య సార్ చాలా కాలం పాటు వివిధ పాఠశాలలో పని చేస్తూ విద్యార్థులకు చేసిన సేవల గురించి కొనియాడారు,వారి శేష జీవితము సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగం చేసిన వారికి ఉద్యోగ విరణమ తప్పదని తెలిపారు. వచ్చిన అతిథులుశాలువ పులమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లావిద్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు తో పాటు మండల మాజీ జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్ధప్ప పటేల్, బసవరాజ్ పాటిల్, శాంతకుమార్ పాటిల్,రాఘవాపూర్ మక్సూద్,ప్రవీణ్ పాటిల్, ఎల్గొయ్ లక్ష్మణ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్.



హనుమకొండ / ఏప్రిల్ 23 / అక్షరం న్యూస్ -:

కొత్తగూడెం ఏరియా సింగరేణి జిఎం ఆఫీస్ కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్మెంట్ నందు జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లి అరవింద్, దివ్యశ్రీ ల వివాహ వేడుక దామెర మండలం హనుమకొండ నందు బుధవారం జరుగుతున్న వివాహ వేడుకకు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ హాజరై నూతన వధూవరులకు ఆశీర్వాదాలను, శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ తో పాటు జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రెటరీ సిహెచ్ సాగర్, ఐఎన్టియుసి ప్రతినిధులు చిలక రాజయ్య, , పోచం శ్రీనివాస్, కలవల శ్రీనివాస్, భరత్, నాగరాజు, కుమార్, వెంకటేశ్వర్లు, సురేష్, అలాగే సింగరేణి జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్ర దాడిని ఖండించిన జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



హైదరాబాద్ / ఏప్రిల్ 23 / అక్షరం న్యూస్ - జమ్మూ కాశ్మీర్ లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తున్నట్లు జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ పేర్కొన్నారు. విశ్రాంతి కోసం కాశ్మీర్‌కి వెళ్లిన నిర్దోష పర్యాటకులపై ఈ దాడి మానవతా విలువలపై జరిగిన దాడిగా మేము భావిస్తున్నామని, ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి జేబీపీ తరపున ఘన నివాళులు అర్పిస్తున్నామని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు మనఃపూర్వక సానుభూతి తెలియజేశారు. దేశ భద్రతపై ఉగ్రవాదులు గుప్పిస్తున్న దాడులను తీవ్రంగా ఎదుర్కొనాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే గట్టి చర్యలు తీసుకోవాలి. ఉగ్రవాదాన్ని పెంపొందించే శక్తులపై నిష్ఠూరంగా ఎదురుదాడి చేయాలని డిమాండ్ చేశారు. జేబీపీ, మానవ హక్కులు,సామాజిక సమానత్వం, శాంతి పరిరక్షణ కోసం కట్టుబడి ఉన్న పార్టీ అని ప్రజల ప్రాణాలు కాపాడే బాధ్యతను ప్రభుత్వ యంత్రాంగం మరింత ధీర్ఘంగా నిర్వర్తించాలని గురువారం విడుదల చేసిన చేసిన ప్రకటన లో కోరారు.

## జమ్మూ కాశ్మీర్లో హిందువులపై దాడికి నిరసనగా రాస్తారోకో దిష్టిబొమ్మ దగ్ధం



ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 23(అక్షరం న్యూస్)

నిన్న జమ్మూకాశ్మీర్ ఆనంతనాగ్ జిల్లాలో, కేవలం హిందువులే లక్ష్యంగా, హిందువులపై జరిగిన ఉగ్రదాడులకు నిరసనగా ,రాష్ట్ర పార్టీ సూచనల మేరకు ఓదెల మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కారెంగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం వేశారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్, పెద్దపల్లి రూలర్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, ఓదెల మండల ప్రధాన కార్యదర్శి తీర్థాల కుమారస్వామి, మెరుగు సారంగం, రాంనేని రాజేంద్రప్రసాద్, మద్దెల అజయ్, శాతల్ల కుమార్, వంగరి చందు,క్యాతం మల్లేష్, రామినేని శివ, పడాల శ్రీధర్, గుడ్ల సతీష్, పూదరి హరీష్, డా.,, మల్లేష్, చింత%శీ% సత్యనారాయణ, రామినేని రాజు, దేవరాజ్ తదితరులు బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## చరిత్రలో నిలిచిపోయే విధంగా ఎల్కతుర్తి సభ..

- కెసిఆర్ పాలనే రావాలంటున్న ప్రజలు..
- పెద్ద ఎత్తున తరలి రావాలి..
- మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 /వైరా (అక్షరంన్యూస్)

ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే టిఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని ఈ సభకు గ్రామ గ్రామాన నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడానికి సిద్ధంగా ఉన్నారని వైరా నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్లాల్ అన్నారు బుధవారం వైరాలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్న బానోతు మదన్లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ పాలనే రావాలని ప్రజల కోరుకుంటున్నారని ఏ గ్రామానికి వెళ్లిన కేసీఆర్ కేసీఆర్ అనే ప్రజలకు తపిస్తున్నారని అన్నారు . ఏప్రిల్ 27న ఉదయం 10 గ్రామంలో టీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని ఆయన అన్నారు ఇప్పటికే పెద్ద ఎత్తున వి ఆర్ ఎస్ సభ ఏర్పాట్లు జరుగుతున్నాయని సభకు స్వచ్ఛందంగా ప్రజల ముందుకు వచ్చి వారి వంతు సహకారంగా విరాళాలు అందిస్తున్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి ,దిశా మాజీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, కొత్త వెంకటేశ్వరరావు, మాదినేని ప్రసాద్, దొంతబోయిన వెంకటేశ్వర్లు, తన్నీరు కిషోర్ , పారుపల్లి నాగం ,కామినేని శ్రీనివాసరావు ఆదూరి ప్రేమ్ కుమార్ ,అయినల కనకరత్నం ,గుజ్జర్లపూడి దేవరాజ్ షేక్ సైదా ఓంకార్ తోటకూర వీరబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడిపై యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తీవ్ర ఖండన...

- అమాయకులపై జరిగిన దాడి మానవత్వాన్ని మంటగలిపింది..
- భద్రతా వైఫల్యానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి..
- తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులువారాల అజయ్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 /తల్లాడ (అక్షరంన్యూస్)జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో పర్యాటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకుని జరిగిన ఉగ్రవాద దాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దాడిలో ఇప్పటి వరకు 25 మందికిపైగా అమాయకులు ప్రాణాలు కోల్పోయిన దురదృష్టకర ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సమేతంగా విహారయాత్రకు వెళ్లిన పర్యాటకులపై జరిగిన ఈ కిరాతక దాడి మానవతా విలువలపై జరిగిన దాడిగా భావించాలి. ఈ దాడిని తీవ్రంగా ఖరిస్తున్నాను. "ఇది మోడీ ప్రభుత్వానికి మరియు వారి నిఘా వ్యవస్థకు ఘోరమైన వైఫల్యానికి నిదర్శనం. దేశ ప్రజల భద్రతను నిర్ధారించాల్సిన కేంద్ర ప్రభుత్వ బాధ్యతను నిర్వర్తించడంలో ఘోరంగా విఫలమయ్యారు,""ఈ అమానుష ఘటనలో బాధితుల కుటుంబాలకు తక్షణమే న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, భద్రతా వ్యవస్థను సమీక్షించి మరింత బలోపేతం చేయాలి,"అలాగే, "దేశ పౌరుల ప్రాణాలు కేంద్ర ప్రభుత్వానికి ప్రాధాన్యం కావాలి. ప్రజలలో భద్రతపై నమ్మకాన్ని పునరుద్ధించడానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలి""సత్తుపల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ తరపున. అమాయకులపై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తు. బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. మార్పుకు యువశక్తి - న్యాయానికి మా పోరాటం వారాల అజయ్ కొనసాగుతుందని తెలిపారు..

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ముందుకు వెళుతున్న ప్రజా ప్రభుత్వం..

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**తిరుమలాయపాలెం మండలంలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి..**





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం : అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో రూ. 1.30 కోట్ల ప్లాన్ నిధులతో గ్రామం కిరువైపుల 1.5 కి.మీ. మేర నిర్మించే సైడ్ డ్రెయిన్ల పనులకు శంఖుస్థాపన, ఏలువారిగూడెం గ్రామంలో రూ. 20 లక్షల ఎంఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామన్నారు. ఉగాది నుండి దేశంలో ఎక్కడా లేనివిధంగా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నట్లు, ప్రతి పేదవారు కడుపునిండా భోజనం చేస్తున్నారన్నారు. భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమల్లోకి తెస్తున్నట్లు, పైలట్ ప్రాజెక్ట్ గా పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం వచ్చిందని మంత్రి అన్నారు. ధరణి చట్టంతో అభద్రతకు లోనయిన ప్రజలకు భూ భారతి చట్టంతో భద్రత కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపిడివో సిలార్ సాహెబ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత కొమరమ్మ నీకు వందనం



ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 23(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కొమిర గ్రామానికి చెందిన దెబ్బ కొమరమ్మ 11వ రోజు సందర్భంగా నేత్రదాత కొమరమ్మ స్వగృహంలో సంస్కరణ సభ నిర్వహించిన సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులుఈ సందర్భంగా నేత్రదాత కొమరమ్మ కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేశారు ఈ సందర్భంగా సదాశియ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మ చారి మాట్లాడుతూ అనేది ఒక గొప్ప అవకాశం అని చాలామందికి తెలియని విషయమని అవయవ నేత్రదానం చేయడం వల్ల ఎంతో మందికి ప్రాణదానం చూపుదానం చేసిన వారం అయితామని మనం చనిపోయిన తర్వాత మన శరీరాన్ని మన అవయవాలను మట్టిలో కలిపేయడం గాని మంటల్లో చేయడం గానీ ఎలాంటి ఉపయోగం లేదని ఎవరైనా చనిపోయిన వారి అవయవం నేత్రదానం దానం చేసినట్లయితే నేత్రాలు ఎవరికైతే దానం చేస్తాము వారు ప్రతి రోజు నిద్ర లేవగానే నాకు చూపులు ప్రసాదించిన దాత కుటుంబం చల్లగా ఉండాలని ప్రతి రోజు దేవుని ప్రార్థిస్తాడని అదేవిధంగా అవయవ దానం చేస్తే మనం అవయవ దానం చేసిన వ్యక్తి ప్రతిరోజు మనలా ఒక దేవుడిలా పూజిస్తూఉంటాడని అన్నారు కొంతమంది తెలియక చనిపోయిన తర్వాతనే కట్టెలు కాల్చడం మట్టిలో పెట్టడం చేయడం జరుగుతుందని చూపు లేని వారికి చూపులు ప్రసాదించడం ఎంతో అవసరమని అన్నారు ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి మండల అధ్యక్షులు కొంౖద వేణు నేత్రదాత కూతురు సరిత మనుమలు రావుల అశోక్ జంగంపేల్లి లక్ష్మణ్ మనమరాలు మనీషా శివాని దబ్బేట వేణు దెబ్బేట కళ్యాణ్ సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ,క్యాతం మల్లేశం, నిఖిల్ తోటపల్లి రాజమల్లు రిటైర్డ్ టీచర్.

## సెలవు దినాల్లో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి ఎస్సై రమేష్



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 23(అక్షరం న్యూస్)

ఓదెల మండలం కనగర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తల్లి దండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పోత్కపల్లి ఎస్సై ధీకొండ రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా

2024-25 విద్యాసంవత్సరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు జారీ చేసిన ఎంఈఓ వై రమేష్ ప్రోగ్రెస్ కార్డులను ఎస్ఐ చేతులమీదుగా ప్రతి విద్యార్థికి అందించారు ఈ సందర్భంగా ఎస్సై ది కొండ రమేష్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులను తల్లిదండ్రులే జాగ్రత్తగా కాపాడాలని అన్నారు అదేవిధంగా విద్యార్థులు జాగర్త గా ఉండాలని ఈత కోసం వెళ్లి ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంది అని, అదేవిధంగా మొబైల్ ఫోన్లను వాడే క్రమం లో ఆన్లైన్లో జరిగే మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని. విద్యార్థినులు ఫేస్ బుక్,వాట్సాప్,ఇన్స్టా గ్రామ్ లలో జరిగే మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్ ఆన్లైన్ గేమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎంఈఓ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు చదవడం రాయడం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పై తరగతులకు చెందిన తెలుగు,హిందీ పుస్తకాలు విద్యార్థులకు అందించి వాటిని తిరిగి పాఠశాల ప్రారంభం నాటికి వాటిని చదవడం రాయడం చేస్తూ భాష పట్ల ప్రావీణ్యం పెంచుకోవాలని, ప్రమాదాల వైపు పోకుండా తల్లి దండ్రుల సంరక్షణలో ఉండాలని కోరారు. 2024-25 విద్యాసంవత్సరం ఫైనల్ లో ఓదెల మండలం సమర్థ వంతంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో ఓదెల 3వ స్థానం లో నిలిపినందుకు డీఈవో చేతుల మీదుగా ప్రశంస అందుకున్న. ఎంఈఓ కి గ్రామస్తులు విద్యార్థుల తల్లి దండ్రులు శాలువాతో సన్మానం చేశారు. ఈ సమావేశం లో కనగర్తి మాజీ సర్పంచ్ తాళ్లపల్లో లక్ష్మణ్ కొట్టిరెడ్డి మహేందర్ రెడ్డి ,మాజీ వార్డు సభ్యులు తాళ్లపెల్లి శ్రీనివాస్ ,జాగిరి కిషోర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లింద్రులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 /తల్లాడ (అక్షరంన్యూస్ )

తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీస్ లో పార్టీ మండల కమిటీ సమావేశం నల్లమోతు మోహన్ రావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా బిజెపి అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు పెట్టుబడిదారుల అనుకూల విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు రైతులు కూలీలు కార్మికులు వ్యవసాయ కార్మికులు అసంఘటిత కార్మికులు బ్యాంకింగ్ రంగం చిన్న మధ్యతరగతి ప్రజలు చిరు వ్యాపారులు పన్నులతో పన్నుల బారాలతో తమ జీవనస్థితి గతులు మరింత దిగజారుతున్నాయని ప్రజా సంఘాల సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని ఆ పిలుపు మన పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని మద్దతు తెలిపి జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు పులి కృష్ణయ్య కళ్యాణ కృష్ణయ్య సత్తెనపల్లి నరేష్ షేక్ నన్నేసాహెబ్ చల్లా నాగేశ్వరరావు ముచింతల చెన్నయ్య ఐలూరి రామిరెడ్డి పులి వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొదిల భాస్కరరావు కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్న...టీజీ ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్)

పెనుబల్లి : పట్టణానికి చెందిన పొదిల భాస్కరరావు - జయ దంపతుల కుమారుడు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు టీజీ ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## డ్రైయిన్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, టీజీ ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం: హస్నాబాద్ గ్రామంలో డ్రైయిన్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్వర్ణ కుమారి మరియు ఉన్నతాధికారులు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్)తల్లాడ స్థానిక మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాశ్మీర్లో జరిగిన ఉగ్ర ఉన్మాదానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ లష్కరితోయిబా సంస్థకు చెందిన ఒక వర్గ ముష్కరులు పర్యాటక కేంద్రం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని అనంతనాగ్ జిల్లా పహల్గాం లో హిందువులను టార్గెట్ చేసుకుంటూ ఐడి కార్డుల ఆధారంగా 28 మందిని అత్యంత దారుణంగా హతమార్చి ఇందులో కొందరిని భార్యాపిల్లల ముందే అత్యంత దారుణంగా హతమార్చి ముంబై దాడులకు తిరిగి పునరావృతం చేసిన పరిస్థితి ఏర్పడిందని దీనంతటికీ బిజెపి తమ హిందూ మతోన్మాదం జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ విధానాలే నేటి ఉన్మాదానికి కారణం అని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా ఏ ఉన్మాదాన్ని అయినా కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకించి తీరుతుందని దాన్ని రెచ్చగొట్టే పెంచి పోషించే విధానాలను కేంద్రంలో ఉన్న బిజెపి ఓట్ల కోసం దేశవ్యాప్తంగా మైనర్ గా ఉన్న ముస్లింలపై క్రిస్టియన్ల పై ఆదివాసీలపై చేస్తున్న దాడులకు ప్రతీకార చర్యగా ఈ దాడి జరిగిందని అన్నారు . ఈ విధానాల వల్ల మరిన్ని దాడులు జరిగే ప్రమాదం ఉందని లౌకిక శక్తులు అభ్యుదయవాదులు దీన్ని ముక్తకంఠంతో ఏ మత ఉన్మాదాన్నైనా ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాచర్ల భారతి గారు సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి తల్లాడ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు నల్లమౌతు మోహన్ రావు పులి కృష్ణయ్య కళ్యాణ కృష్ణయ్య పులి వెంకట నరసయ్య సత్తెనపల్లి నరేష్ షేక్ నన్నేసాహెబ్ చల్లా నాగేశ్వరరావు ముచ్చింతల చెన్నయ్య ఐలూరి రామిరెడ్డి తాళ్లూరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముదిరెడ్డి వీరారెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న... మంత్రి పొంగులేటి,టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23( అక్షరంన్యూస్)

ఖమ్మం: పట్టణం లోని ఎస్ ఆర్ గార్డెన్స్ నందు జరిగిన ముదిరెడ్డి వీరారెడ్డి - స్వరూప దంపతుల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా రాగంపేట పాఠశాల వార్షికోత్సవము



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 23( అక్షరం న్యూస్)

ప్రాథమిక పాఠశాల రాగంపేటలో బుధవారం రోజు పాఠశాల వార్షికోత్సవ సమావేశం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రుద్ర రవీందర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఏక్ భరత్ శ్రేష్ట్ భారత్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ బహుమతులు అందించారు. పాఠశాలలో జరిగిన అన్ని పోటీలలో ప్రథమ బహుమతి ఐదవ తరగతి విద్యార్థి మద్ది శ్రావణి, ద్వితీయ బహుమతి మూడవ తరగతి విద్యార్థి దీకొండ నిశాంత్ గెలుపొందారు. ఎవరు కూడా బాధపడకుండా అన్ని తరగతులలో ఫస్ట్ క్లాసు, సెకండ్ క్లాస్ థర్డ్ క్లాసులుగా వచ్చిన వారందరికీ కూడా ప్రోత్సాహంగా పిల్లలకు బహుమతులు అందించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ శీలం సమత,,మద్ది శ్రావణి తల్లిదండ్రులు మద్ది శ్రీనివాస్ కనకలక్ష్మి, రెండవ తరగతి లో ద్వితీయ బహుమతి సాధించిన హిమ శ్రీ తల్లిదండ్రులు గసికంటి కుమార్ సోనియా, మాట్లాడుతూ వచ్చే విద్య సంవత్సరాలనుండి మన ఊరు పిల్లలను మన ఊరి బడి లోనే చదివే విదంగా అందరు కృచి చేయాలని కోరినారు.

ఈ కార్యక్రమం లో బొల్లి సోనియ, గసికంటి అజిత, బొనగిరి తార, దీకొండ మమత, దీకొండ భూదమ్మ, ఉపాధ్యాయులు శంకరయ్య, సాయన్న, విజయలక్ష్మి, కనకయ్య, శశికల, విద్యార్థులు నృత్యాలతో ఆహుతులను అలరించారు.

## జమ్మూ కాశ్మీర్ లో పర్యాటాకులపై తీవ్రవాదుల కాల్పుకు నిరసనగా కొవ్వత్తులతో చోప్పదండీ లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం

చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్)

జమ్మూ కాశ్మీర్లో ని అనంతనాగు జిల్లా పహాల్గం సమీప బైసరన్ లోయలోనీ పర్యటకులపై నిన్న జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ,పట్టణ శాఖ అధ్యక్షులు కడారి గంగరాజు, వడ్లూరి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించి మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఇట్టి కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఇది ఒక అమానుషమైన చర్యగా పరిగణిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులపై చర్య తీసుకొని ఇలాంటి సంఘటనలు మళ్లీ పురావృతం కాకుండా చూడాలని కోరారు. ఇలాంటి సందర్భంలో దేశ పౌరులందరూ ఐక్యంగా ఉండి దేశ రక్షణలో భాగస్వాములు కావాలని కోరడం జరిగింది. ప్రాణాలు కోల్పోయినా వారి ఆత్మ శాంతించాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కొవ్వొత్తులతో వారికి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఉద్యోగులు సముద్రాల అంజయ్య,కల్లెపల్లి రత్నం, మాచర్ల దినకర్, సంభోజి రాజేశం లు, మాజీ కౌన్సిలర్ కొత్తూరి మహేష్, మాజీ మండల అధ్యక్షులు కడారి శంకర్., మండల ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి అరవింద్ , పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి చింటూ,మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, అనిల్, సదానందం,శేఖర్, వెంకటస్వామి, ప్రశాంత్, బసవయ్య, రాజు, శ్రావణ్, శ్రీకాంత్, రాజు,రమేష్, సాగర్, రోహిత్, రాజు, ప్రదీప్,కళ్యాణ్, మహేందర్,సాయి, చంద్రయ్య, నగేష్,అంజి, ప్రసాద్, అంజయ్య పాల్గొన్నారు.

## రైల్వే జనరల్ మేనేజర్ ని కలిసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్)

దంసలాపురం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి వినతి, హామీ ఇచ్చిన రైల్వే జి. యందంసలాపురం దగ్గర గేట్ నెంబర్ 106 అండర్ బ్రిడ్జి నిర్మాణం గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండటం వలన స్థానిక రైతులు పరిసర గ్రామ ప్రజలు ఇబ్బంది పడటం ప్రత్యక్షంగా చూసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఈరోజు జనరల్ మేనేజర్ సౌత్ సెంట్రల్ రైల్వే వారిని కలిసి వినతిపత్రం సమర్పించి త్వరిత గతిన అండర్ బ్రిడ్జి నిర్మాణం నిర్మించాలని కోరడం జరిగింది స్పందించిన రైల్వే జనరల్ మేనేజర్ సంబంధిత చీఫ్ ఇంజనీర్ తదితర అధికారులతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభంచవలసిందిగా ఆదేశించారు అదేవిధంగా ఇంతకముందు ప్రతిపాదించిన డోర్నకల్ -మిర్యాలగూడెం, డోర్నకల్-గద్వాల రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చి డోర్నకల్-వెన్నారం మరిపెడ మోతే ద్వారా వెళ్ళటానికి ఇంతకు ముందు ప్రతిపాదించిన పనులు పై చర్చించారు

అదేవిధంగా ఈ సందర్భంగా గతం లో రద్దు చేసిన రైళ్లను తిరిగి పున:రుద్దరించాలని ఖమ్మం, బోనకల్, ఎర్రుపాలెం మరయు డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వెళ్ళే మార్గంలో గాంధీనగర్ స్టేషన్ లో రైళ్లను నిలుపుదల చేయాలని రైల్వే జీఎంని కోరండం జరిగిందన్నారు.

## హిట్-3 ప్రమోషన్‌లో నాని బిజీ




టాలీవుడ్ హీరో నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం ఒక వైపు నిర్మాతగా సినిమాలు తెరకెక్కి స్తూనే మరొకవైపు హీరోగా వరుసగా సినిమాల్లో నటిస్తు న్నాడు. అందులో విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం 'హిట్ 3'. గతంలో విడుదల అయిన రెండు సినిమాలకు కొనసాగిం పుగా దీనిని తెరకెక్కించారు. హిట్ ఫ్రాంచైజీలో తొలి రెండు చిత్రాలు ఇన్వెస్టిగేషన్ తరహాలో తీస్తే, ఇప్పుడు రాబోతున్న 'హిట్ 3' మాత్రం యాక్షన్, రక్తపాతం అనేలా తీశారు. ఇప్పటికే పిల్లలు సినిమా చూసేందుకు రావొద్దని నాని క్లారిటీ కూడా ఇచ్చేశారు. అయితే మే 1న పాన్ ఇండియా లెవెల్ లో ఈ సినిమా విడుదల కానున్న సందర్భంగా, గత కొద్ది రోజులుగా సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా బిజీ బిజీగా ఉన్నారు నాని. వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటు మూవీకి సంబంధించిన విషయాలు పంచుకుంటున్నాడు. ఇందులో భాగంగా తాజాగా ఓ మీడియాతో ముచ్చటించిన నాని దర్శకుడు శైలేష్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'శైలేష్ ఫస్ట్ షెడ్యూల్‌లో చాలా మొహమాట పడేవాడు. అన్నింటికీ నన్ను మెంటార్‌లా చూసి అన్నీ నన్ను అడిగేవాడు. నన్నేం అడగకు అని ఒక్కసారి గట్టిగా క్లాస్ పీకాను. నీకు మంచి సినిమా సెన్స్ ఉందని చెప్పాను. అప్పటి నుంచి రెచ్చిపోయాడు' అని నాని చెప్పు కొచ్చాడు. ఇకపోతే హిట్ 3 లో నాని హీరోగా నటించడంతో పాటు- నిర్మాతగా కూడా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఇక ఈ మూవీ తో కూడా నాని సక్సెస్ సాధిస్తాననే నమ్మకంగా ఉన్నారు. ప్రమోషనల్ కంటెంట్ చూస్తుంటే నాని నమ్మకం నిజమయ్యేలా కనిపిస్తుంది.

## కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న సుహాస్



టాలీవుడ్ యంగ్ హీరో సుహాస్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చి అనతి కాలంలోనే బాగానే గుర్తింపు తెచ్చుకున్నాడు. దీంతో తొలిసారిగా 'కలర్ ఫోటో' మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. మొదటి చిత్రంతోనే నటన పరంగా తెలుగు ప్రేక్షకులను కట్టిపడేశాడు. అలా వరుస అవకాశాలు అందుకుంటూ, సుహాస్ నటించిన చాలా సినిమాలు కూడా మంచి సక్సెస్ గా నిలిచాయి. దీంతో దర్శక నిర్మాతలు కూడా సుహాస్ తో సినిమాలు చేయడానికి మొగ్గు చూపుతున్నారు. తాజాగా హీరో సుహాస్‌కి సంబంధించిన ఒక వార్త వైరల్ గా మారింది. అదేమిటంటే కోలీవుడ్ నటుడు సూరి హీరోగా 'మండాడి' మూవీలో నటిస్తున్నాడు. ఇంతకు ముందు పలు విజయవంతమైన చిత్రాలను నిర్మించిన ఎల్‌రెడ్ కుమార్ తన ఆర్ఎస్ ఇన్ఫోటెయిన్‌మెంట్ పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తుండగా, ఆయన శిష్యుడు, మణి మారన్ పుగళేంది కథ, దర్శకత్వం బాధ్యతలను నిర్వహిస్తున్నారు. నటి మహిమా నంబియార్ కథనాయికగా నటిస్తోంది. అయితే ఈ చిత్రం ద్వారా సుహాస్ కోలీవుడ్ కు పరిచయం అవుతున్నారట. ఈ మూవీలో సుహాస్ చాలా ముఖ్యమైన పాత్రలో నటించబోతున్నాడు. కాగా త్వరలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. దీంతో తాజాగా ప్రోమోను కూడా విడుదల చేశారు.

## ఉగ్రదాడిపై స్పందించిన క్రికెటర్లు

జమ్మూకశ్మీర్‌లోని పవాల్గాం ఉగ్రదాడి ఘటనపై భారత్ క్రికెట్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనను వ్యతిరేకిస్తూ ఐపీఎల్?లో 2025 సన్‌రైజర్స్, ముంబయి మధ్య జరిగే 41వ మ్యాచ్‌లో ఉగ్ర దాడి ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి బీసీసీఐ నివాళులర్పించ నుంది. ప్లేయర్లు, అంపైర్లు చేతులకు నల్లటి ఆర్మ్?బ్యాండ్?ను కనిపిస్తారు. అలాగే మ్యాచ్?కు ముందు ఒక నిమిషం మౌనం పాటిస్తారు. మైదానంలో చీర్?గర్ల్స్ కూడా ఉండరు.ఇక ఉగ్రదాడిపై భారత క్రికెటర్లు స్పందించారు. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ టీమ్?ఇండియా కోచ్, ప్రస్తుత, మాజీ క్రికెటర్లు ఎక్స్?లో పోస్ట్? చేశారు. " మృతుల కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా. ఘటనకు సంబంధించిన బాధ్యులు మూల్యం చెల్లించుకుంటారు. దీనిపై భారత్? తీవ్రంగా స్పందిస్తుందని టీమ్?ఇండియా కోచ్ గౌతమ్? గంభీర్ అన్నారు. కశ్మీర్?లో అమాయక పర్యటకులపై జరిగిన దాడి దారుణమైమది.

# స్వంత ఇంటి కళను సాకారం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం





### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 23: పేద ప్రజల స్వంత ఇంటి కళను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు బుధవారం మండలంలో ని కన్నాయపల్లి గ్రామంలో మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బ్యాంక్ లింకేజీ ద్వారా మంజూరైన లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. అనంతరం కంచనపల్లి గ్రామంలో 50 లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అతర్వాత కంచనపల్లి గ్రామంలోని పలువురు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యేపార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద ప్రజల స్వంత ఇంటి కల ఇందిరమ్మ రాజ్యంలోనే సాకారం అవుతోందని అన్నారు. రఘునాథపల్లి మండలంలో కన్నాయపల్లి గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేయడం ద్వారా కన్నాయపల్లి గ్రామం మాడల్ విలేజ్ గా మారాబోతుందని తెలిపారు. నియోజకవర్గంలో మండలానికి ఒక గ్రామం చొప్పున పైలెట్ ప్రాజెక్టు గా ప్రత్యేక ప్రేమతో కన్నాయపల్లి గ్రామాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అందుకే ఒక్క కొత్తపల్లి గ్రామంలోనే 44ఇందిరమ్మ ఇళ్లతో పాటు అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. కన్నాయపల్లి గ్రామానికి కడియం శ్రీహరి తోనే నీళ్లు వచ్చాయని గుర్తు చేశారు. 15రోజులలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరారు రఘునాథపల్లి నుండి కంచనపల్లి రోడ్డు మరియు కంచనపల్లి నుండి రామన్నగూడెం రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు, వచ్చే ఏడాది వరకు రెండు పంటలకు గోదావరి జలాలు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, హెూసింగ్ పీడీ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# హరిహరవీరమల్లు కోసం పవన్ డేట్స్

### త్వరగా పూర్తి చేసే పనిలో యూనిట్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రజంట్ ఇటు రాజకీయాల్లో బిజీగా ఉంటూనే.. ఒప్పుకున్న సినిమాలను ఒక్కొక్కటిగా పూర్తి చేసే ప్రయత్నంలో ఉన్నాడు. ఇందులో భాగంగా అత్యంత ఆలస్యం అవుతున్న సినిమా అంటే 'హరిహర వీరమల్లు'. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసి ఐదేళ్లు దాటింది. ప్రకటించిన కొన్ని నెలలకే షూట్ కూడా మొదలుపెట్టారు. కానీ రెండు భాగాలుగా అనుకున్న ఈ చిత్రంలో పార్ట్-1 కూడా పూర్తి కాలేదు. పలుమార్లు షూటింగ్‌కు బ్రేక్ పడుతూనే.. మధ్యలో దర్శకుడు కూడా మారారు. దీంతో ఇప్పుడంతలో ఈ సినిమా రిలీజ్ కాదని పవన్ అభిమానుల్లో నిరాశ మొదలైంది. కానీ తాజాగా ఓ న్యూస్ వైరల్ అవుతుంది.. సమాచారం ప్రకారం 'హరిహర వీరమల్లు' కోసం పవన్ కాల్ షీట్స్ కేటాయించాడట. మేలో ఇంకొన్ని రోజుల్లోనే పవన్ షూట్‌కు హాజరు కానున్నాడట. ఆయనో పది రోజులు వరుసగా చిత్రీకరణకు వస్తే బ్యాలెన్స్ షూట్ అంతా అయిపోతుంది. మాట అయితే ఇచ్చాడు కానీ పవన్ వచ్చే వరకు ఏదీ గ్యారెంటీ- లేదు కాబట్టి కొత్త రిలీజ్ డేట్ ప్రకటించడం




లాంటిదేమీ చేయట్లేదు చిత్ర బృందం. ఇక ఈ సినిమాలో అందాల భామ నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోండగా బాబీ డియోల్, నోరా ఫతేహి ఇతర ముఖ్య పాత్రపోషిస్తు న్నారు. ఈ సినిమాకు ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఏఎం.రత్నం ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

# ప్లేఆఫ్స్ రేసులో ముందంజలో ఢిల్లీ

ఈ సీజన్‌లో అత్యంత విజయవంతమైన జట్టుగా ఢిల్లీ క్యాపిటల్స్ దూసుకెళ్తోంది. లక్నో సూపర్ జియాంట్స్‌ను చిత్తుగా ఓడించి మరో ఘన విజయాన్ని ఢిల్లీ ఖాతాలో వేసుకుని ప్లేఆఫ్స్ రేసులో ముందంజలో నిలిచింది. అంచనాలకు మించి రాణిస్తూ అత్యంత విజయవంతమైన జట్టుగా ఈ సీజన్‌లో గుర్తింపు పొందుతున్న ఢిల్లీ క్యాపిటల్స్ మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. లక్నో సూపర్ జియాంట్స్‌ను ఢిల్లీ మట్టికరిపించింది. అతి తక్కువ స్కోర్ నమోదైన మ్యాచ్‌ను సునాయాసంగా ఢిల్లీ మ్యాచ్‌ను చేజిక్కించుకుంది. అభిషేక్ పరేల్, కేఎల్ రాహుల్ చక్కటి భాగస్వామ్యంతో ఢిల్లీకి కీలక విజయం దక్కింది. లక్నోను 13 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో ఢిల్లీ మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జియాంట్స్ అతికష్టంగా 159 పరుగులు చేసింది. అది కూడా ఆరు వికెట్ల నష్టానికి కావడం గమనార్హం. ఐడెన్ మర్‌క్రమ్, మిచెల్ మార్ష్ మినహా మిగతా బ్యాటర్లు భారీ స్కోర్ చేయలేకపోయారు. 33 బంతుల్లో 2 ఫోర్లు, మూడు సిక్సర్లతో మర్‌క్రమ్ 52 పరుగులు చేయగా.. 36 బంతుల్లో 45 పరుగులు మార్ష్ చేశాడు. ఆఖరులో ఆయూశ్ బదోనీ 36 పరుగులతో రాణించడం కారణంగా జట్టు గౌరవప్రదమైన స్కోర్ చేసింది. పూరన్ (9), అబ్దుల్ సమద్ (2), డేవిడ్ మిల్లర్ (14) తక్కువ పరుగులకే ఔటవగా.. కెప్టెన్ రిషబ్ పంత్ డకౌట్ కావడం గమనార్హం. ఢిల్లీ బౌలర్లు లక్నో బ్యాటర్లను చెడుగుడు ఆడేసుకున్నారు. ఎవరూ కూడా భారీ ఇన్నింగ్స్ చేయడానికి బౌలర్లు అవకాశం ఇవ్వలేదు. చక్కటి బౌలింగ్‌తో ప్రత్యర్థిని తక్కువ పరుగులకు పరిమితం



చేశారు. ముకేశ్ కుమార్ నాలుగు వికెట్లు తీసి ప్రత్యర్థిపై ప్రకోపం చూపాడు. చమీరా, మిచెల్ స్టార్క్ తలా ఒక్కో వికెట్ పడగొట్టారు.అతి తక్కువ లక్ష్యాన్ని ఢిల్లీ బ్యాటర్లు ఉఫ్ అని ఊదేశారు. 17.5 ఓవర్లకు 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 161 పరుగులు సాధించింది. కరుణ్ నాయర్ 15 పరుగులకే పరిమితమవగా.. అభిషేక్ పరేల్, కేఎల్ రాహుల్ చక్కటి భాగస్వామ్యంతో జట్టుకు విజయాన్ని అందించారు. అభిషేక్ 36 బంతుల్లో 51 పరుగులు చేసి సత్తా చాటగా.. 42 బంతుల్లో 57 స్కోర్‌ను కేఎల్ రాహుల్ నమోదు చేశాడు. కెప్టెన్ అక్షర్ పటేల్ చక్కటి భాగస్వామ్యాన్ని రాహుల్‌తో నెలకొల్పుతూనే 34 పరుగులు చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. భారీ స్కోర్ చేయలేక బ్యాటర్లు విఫలమవగా.. వికెట్లు తీయలేక లక్నో సూపర్ జియాంట్స్ బౌలర్లు తుస్సుమనిపించారు. ఐడెన్ మర్‌క్రమ్ 2 వికెట్లు మాత్రమే తీసి సత్తా చాటాడు. ప్లేఆఫ్స్ దశకు సమయం ముంచుకొస్తుండడంతో జట్లు తమ ప్రదర్శనపై భారీ వ్యూహాలు రచిస్తున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ క్యాపిటల్స్ అదరగొడుతూ తాజా మ్యాచ్ విజయంతో ఆరు గెలుపులను ఖాతాలో వేసుకుంది. ఆడిన 8 మ్యాచుల్లో రెండు పరాజయం పొందింది. లక్నో సూపర్‌జియాంట్స్ మ్యాచ్‌లు తగ్గిపోతుండగా జట్టు మాత్రం ముందుకుపోనంటోంది. ఆడిన 9 మ్యాచ్‌ల్లో 4 ఓటములు పొందగా.. ఐదు విజయాలను అందుకుంది. తాజా మ్యాచ్‌లో ఓడిపోయినా కూడా తర్వాతి మ్యాచ్‌ల్లో అదరగొడతామని లక్నో ఆటగాళ్లు చెబుతుండగా.. మరికొన్ని విజయాలు తోడయితే లక్నోను ఎవరూ ఆపేతరం కాదు.

# క్రిష్ ఘాటిని కూడా వదిలేశాడా?

టాలీవుడ్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి టాలెంట్ గురించి మనకు తెలిసిందే. ఆయన తెరకెక్కించిన ఏ మూవీ అయిన ప్రేక్షకుల మదిలో అలా నిలిచిపోతాయి. ఏ దర్శకుడు టచ్ చేయని కాన్సెప్టులతో క్రిష్ పలు సినిమాలు తెరకెక్కించాడు. కానీ ప్రస్తుతం క్రిష్ –టైమింగ్ బాలేదు. ముందుగా పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో 'హరిహర వీరమల్లు' చిత్రం తెరకెక్కించగా,ఈ మూవీతో క్రిష్ జాతకం మారిపోవడం ఖాయం అని అనుకున్నారు. 9 నెలల్లో ఈ ప్రాజెక్ట్ ని పూర్తి చేద్దామని స్పీడ్ మీద ఉన్న క్రిష్.. ఫస్ట్ హాఫ్ ని చాలా తొందరగా పూర్తి చేశారు. కానీ మధ్యలో కరోనా, లాక్ డౌన్ అంటూ గ్యాప్ వచ్చింది. ఇక అంత క్లియర్ అయిన టైంలో క్రిష్ ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నాడు.. ఇక ఈ మూవీ నుండి తప్పుకున్న తర్వాత అనుష్కతో 'ఘాటి' మొదలు పెట్టాడు. గత ఏడాది టీజర్ కూడా విడుదల చేసి మూవీపై భారీ అంచనాలు పెంచాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ కూడా మూవీపై ఆసక్తి కలిగేలా చేసింది. అయితే ఈ చిత్రాని ఏప్రిల్ 18న రిలీజ్ చేయబోతున్నట్టు మేకర్స్ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో ఈ సినిమా పరిస్థితి అయోమయంగా మారింది. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ చేస్తారనే దానిపై క్లారిటీ కూడా లేకుండా పోయింది. అంతే కాదు ప్రేక్షకుల్లో కొత్త అనుమానాలు మొదలయ్యాయి. ఏంటంటే ఈ మూవీ కూడా



మధ్యలో ఆగిపోయిందా?, లేకపోతే క్రిష్ ఈ చిత్రం నుంచి తప్పుకున్నాడా? అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అసలు క్రిష్ సినిమాలకే ఎందుకు ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఇంతకు ముందు కూడా బాలీవుడ్ లో ఆయన 'మణికర్ణిక' వంటి చారిత్రాత్మక చిత్రాన్ని మొదలు పెట్టి, మధ్యలో వెళ్ళిపోయాడు. మిగిలిన సినిమా కంగనా రనౌత్ దర్శకత్వం వహించారు. 'హరిహర వీరమల్లు'ని మధ్యలోనే వదిలిపెట్టేశారు. ఇక ఇప్పుడు ఘాటీని కూడా మధ్యలోనే వదిలేశారా అన్న ప్రశ్న తలెత్తుతుంది


## కాశ్మీర్ దాడితో అబిర్ గులాల్ విడుదలపై ప్రభావం



జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడితో దేశ వ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు కనిపిస్తున్నాయి. దాడి వెనక పాకిస్థాన్ హస్తం ఉందనే వాదనలు దేశ వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఈ టైమ్ లో పాకిస్థాన్ కు సంబంధించిన చాలా విషయాలపై చర్చ జరుగుతోంది. ఇదే టైమ్ లో సినిమాను బ్యాన్ చేయాలంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఆ సినిమానే అబిర్ గులాల్. మే 9న ఈ సినిమా రిలీజ్ కాబోతోంది. ఇందులో పాకిస్థానీ నటుడు ఫవర్ ఖాన్ హీరోగా చేస్తుండగా.. వాణి కపూర్ అందులో హీరోయిన్ గా నటిస్తోంది. ఆర్తి ఎస్ బాగ్ది డైరెక్ట్ చేసిన ఈ మూవీని బ్యాన్ చేయాలంటూ పెద్ద ఎత్తున డిమాండ్లు వస్తున్నాయి. ఇది బాలీవుడ్ సినిమాగా రాబోతోంది. కానీ పాకిస్థానీ నటుడు ఉన్నందున రిలీజ్ వద్దనే వాదనలు ఎక్కువయ్యాయి. ఫవర్ ఖాన్ గతంలో 2014లో బాలీవుడ్ లోకి అడుగు పెట్టాడు. అతను ఉండేది పాకిస్థాన్ లోనే. కానీ ఇక్కడ సినిమాలు చేస్తూ వస్తున్నాడు. ఇప్పటికే ఏడెనిమిది సినిమాలు బాలీవుడ్ లో చేశాడు. ఇప్పుడు చాలా రోజుల తర్వాత ఈ సినిమాతో రీ ఎంట్రీ ఇస్తున్నాడు. కానీ ఆయన సినిమాను ఎట్టి పరిస్థితుల్లో రిలీజ్ చేయొద్దంటూ హ్యాష్ ట్యాగ్ లు ట్రెండ్ అవుతున్నాయి. మన ఇండియాలోనే బోలెడంత మంది హీరోలు ఉన్నారు. పక్క దేశం వాడు అవసరమా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. పాకిస్థాన్ కు సంబంధించిన ఎవరైనా సరే ఇండియాలో వారికి ఎంట్రీ ఉండొద్దు అంటున్నారు. దీనిపై మూవీ టీమ్ ఇప్పటి వరకు ఏమీ స్పందించలేదు. చూడాలి మరి ఈ మూవీని రిలీజ్ చేస్తారా.. ఆపేస్తారా అనేది.

## కాశ్మీర్ దుర్ఘటనపై విజయ్ ఆవేదన

### రెండేళ్ల క్రితం అక్కడ ప్రశాంతంగా బర్త్‌డే చేసుకున్నా



పహల్గాంలో మంగళవారం ప్రకృతి అందాలను చూస్తోన్న పర్యటకులపై ఉగ్రవాదులు ఒక్కసారిగా దాడికి తెగబడ్డారు. ఈ దాడిని సినీ సెలబ్రిటీలు ఖండిస్తున్నారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన ఆ ప్రాంతంతో తన అనుబంధాన్ని హీరో విజయ్ దేవరకొండ తాజాగా గుర్తుచేసుకున్నారు. ఈ దాడి ఘటన తన మనసును కలిచివేస్తోందంటూ పోస్ట్ పెట్టారు. రెండేళ్ల క్రితమే తన పుట్టినరోజును పహల్గాంలో సెలబ్రేట్ చేసుకున్నాడు. ఓ సినిమా షూటింగ్‌లో భాగంగా అక్కడికి వెళ్లిన నేను.. కశ్మీర్‌లోని అందమైన ప్రాంతంలో అక్కడి ప్రజల స్వచ్ఛమైన నవ్వుల మధ్య నా పుట్టినరోజు చేసుకున్నాను. స్థానికంగా ఉండే కశ్మీరీ స్నేహితులు నన్ను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారు. నిన్న ఆ ప్రాంతంలో జరిగినది విని నా హృదయం పగిలిపోయింది. ఉగ్రవాదులు సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు జరపడం సిగ్గుచేటు–. ఇలాంటి పిరికి వాళ్లను త్వరలోనే అంతమొందిస్తారని ఆశిస్తున్నా. భారతదేశం ఉగ్రవాదానికి ఎప్పటికీ తలవంచదు. బాధిత కుటుంబాలకు మేం అండగా నిలుస్తాం అని విజయ్ దేవరకొండ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

## కాశ్మీర్ నరమేథంపై చిత్రపరిశ్రమ దిగ్భ్రాంతి

### దాడిని ఖండిస్తూ నటీనటుల పోస్ట్

పహల్గాం లో మంగళవారం జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెడుతున్నారు. ఇది క్షమించరాని క్రూరమైన చర్య అని చిరంజీవి అన్నారు. బాధితులను చూస్తుంటే తన హృదయం బరువెక్కుతోందని ఎన్టీఆర్ తెలిపారు. ఇలాంటి అనాగరిక చర్యల వల్ల వచ్చే కోపాన్ని అణచివేయలేక పోతున్నానంటూ జాన్వీకపూర్ ఆవేదన వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు తన సానుభూతి తెలియజేస్తూ అల్లు అర్జున్ పోస్ట్ పెట్టారు. జమ్మూకశ్మీర్‌లోని ప్రకృతి అందాలను చూసి పరవశిస్తోన్న వారిపై పాశవికంగా దాడి చేసి 28 మందిని పొట్టన పెట్టకున్నారు. ఈ పెనువిషాదంపై సినీప్రముఖులు స్పందిస్తున్నారు. దాడిని ఖండిస్తూ మృతులకు సంతాపం తెలుపుతున్నారు. దీనిపై వీడియో చేస్తూ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ కన్నీరు పెట్టుకున్నారు. ఇది మాటలకు అందని విషాదమన్నారు. ఇది క్షమించరాని చర్య అని చిరంజీవి పోస్ట్ పెట్టారు. 28 మంది అమాయకులను బలిగొన్న దారుణమైన ఈ దాడి హృదయ విదారకమైనది. ఇది క్షమించరాని క్రూరమైన చర్య. మరణించిన వారి కుటుంబాలకు నా సానుభూతి తెలియజేస్తున్నా. వారి నష్టం తీర్చలేనిదని చిరంజీవి అన్నారు. బాధితులను చూస్తుంటే నా హృదయం బరువెక్కుతోంది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. శాంతి కోసం ప్రార్థిస్తున్నా అని ఎన్టీఆర్ అన్నారు.ఇది క్షమించరాని చర్య. ఈ ఉగ్ర చర్యపై అందరూ మౌనం వీడండి. వారిపై ప్రతీకారం తీర్చుకోవాలి. వారికి తగినవిధంగా బుద్ధి చెప్పాలని సంజయ్‌దత్ అన్నారు. ఈ దాడి భయంకరమైనది. అమాయకులను చంపడం చాలా దారుణం. మృతుల కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నానని అక్షయ్ కుమార్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి గురించి తెలిసి దిగ్భ్రాంతి చెందాను. నా హృదయం బరువెక్కింది. సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు జరపడం అన్యాయం.ఖశశ

## ఉగ్రదాడిపై స్పందించిన క్రికెటర్లు

జమ్ముకశ్మీర్‌లోని పవాల్గాం ఉగ్రదాడి ఘటనపై భారత్ క్రికెట్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనను వ్యతిరేకిస్తూ ఐపీఎల్?లో 2025 సన్‌రైజర్స్, ముంబయి మధ్య జరిగే 41వ మ్యాచ్‌లో ఉగ్రదాడి ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి బీసీసీఐ నివాళులర్పించనుంది. ప్లేయర్లు, అంపైర్లు చేతులకు నల్లటి ఆర్మ్?బ్యాండ్?ను కనిపిస్తారు. అలాగే మ్యాచ్?కు ముందు ఒక నిమిషం మౌనం పాటిస్తారు. మైదానంలో చీర్?గల్స్ కూడా ఉండరు.ఇక ఉగ్రదాడిపై భారత క్రికెటర్లు స్పందించారు. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ టీమ్?ఇండియా కోచ్, ప్రస్తుత, మాజీ క్రికెటర్లు ఎక్స్?లో పోస్ట్? చేశారు. " మృతుల కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా. ఘటనకు సంబం ధించిన బాధ్యులు మూల్యం చెల్లించుకుంటారు. దీనిపై భారత్? తీవ్రంగా స్పందిస్తుందని టీమ్?ఇండియా కోచ్ గౌతమ్? గంభీర్ అన్నారు. కశ్మీర్?లో అమాయక పర్యటకులపై జరిగిన దాడి దారుణమైమది. ఆ ఘటన తీవ్రంగా బాధించింది. ఇలాంటి దుఃఖ సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. వారి ప్రార్థిస్తున్నాం. పర్యటకులపై ఇటువంటి హింసాత్మక చర్యలకు పాల్పడటం మానవాళికి అవమానకరమని టీమ్‌ఇండియా మాజీ ప్లేయర్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ అన్నాడు.

## బ్రేకుల్లేని బుల్డోజర్.. సాయి సుదర్శన్

కాటేరమ్మ కొడుకులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ ఈ సలారోడు మాత్రం వస్తే పాతుకుపోతాడు. ఫామ్ కోల్పోవడం అన్న మాటుండదు. బరిలోకి దిగితే ప్రత్యర్థులు బెంబేలెత్తిపోవాల్సిందే. మరి మేము ఎవరి గురించి మాట్లాడుతున్నాం అని అనుకుంటున్నారా.? అతడు మరెవరో గుజరాత్ ఓపెనర్ సాయి సుదర్శన్. ఐపీఎల్ 2025లో గుజరాత్ వరుస విజయాలు సాధిస్తోందంటే.. దానికి మూలకారణం సాయి సుదర్శన్. ఓపెనర్‌గా దిగి మంచి ఇన్నింగ్స్‌లు ఆడుతూ.. తన జట్టుకు అద్భుత విజయాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్. మంగళవారం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ మరో అర్థ సెంచరీతో అదరగొట్టాడు. ఇప్పటిదాకా మొత్తం 8 మ్యాచ్‌లు ఆడిన గుజరాత్ 6 మ్యాచ్‌లు గెలిచి.. కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే ఓడిపోయింది. పాయింట్ల పట్టికలో 12 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. 74, 63, 49, 5, 82, 56, 36, 52.. సుదర్శన్ ఈ సీజన్‌లో మొత్తంగా 8 మ్యాచ్‌లు ఆడి.. 417 పరుగులు చేశాడు. ఇందులో 5 అర్ధ సెంచరీలు ఉండగా.. అత్యధిక వ్యక్తిగత స్కోర్ 82గా ఉంది. అలాగే ఈ ఇన్నింగ్స్‌లలో మొత్తంగా 42 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకున్నాడు. మిగిలిన డొమెస్టిక్ ఆటగాళ్ల కంటే సుదర్శన్ మిస్టర్ కన్సిస్టెంట్‌గా ఐపీఎల్‌లో కొనసాగుతున్నాడని మాజీ క్రికెటర్లు ప్రశంసలు కురిపించారు. కచ్చితంగా ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌కు బీసీసీఐ సాయి సుదర్శన్‌ను ఎంపిక చేయాలని క్రికెట్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## శ్రేయస్ అయ్యర్‌కు లిప్‌లాక్ ఇచ్చిన ప్రీతీ జింటా!




పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ఆ టీమ్ సహా ఓనర్, బాలీవుడ్ హీరోయిన ప్రీతీ జింటాకు సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. మైదానంలోనే ఈ ఇద్దరూ లిప్ లాక్ ఇచ్చుకున్నట్లు ఉన్న ఈ వీడియో సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ వరుస విజయాలు సాధిస్తుండటంతో తమ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు ప్రీతీ జింటా లిప్ లాక్ ఇచ్చినట్లు కొందరు ఆకతాయిలు ఈ వీడియోను నెట్టింట వైరల్ చేశారు. కానీ ఇది ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) జనరేటెడ్ వీడియో అని ఫ్యాక్ట్ చెక్ ద్వారా తేలింది. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఈ జాడ్యం మరీ ఎక్కువైంది. టీమ్ ఓనర్స్‌కు ఆటగాళ్లతో ఎఫైర్స్ పెడుతూ.. ఏఐ సాయంతో ఫేక్ వీడియోలను సృష్టించి వైరల్ చేస్తున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్‌పై కూడా ఈ నకిలీ వీడియోలను సృష్టించి ట్రెండ్ చేశారు. కావ్య మారన్–ప్యాట్ కమిన్స్, కావ్య మారన్–ఇషాన్ కిషన్, కావ్య మారన్–అభిషేక్ శర్మలు రొమాన్స్ చేస్తున్నట్లు నకిలీ వీడియోలు, ఫొటోలు రూపొందించారు. ఇవన్నీ నకిలీ వీడియోలని తెలియని కొందరు నిజమేనని పొరబడుతున్నారు. ఏఐ టెక్నాలజీని కంట్రోల్ చేయాలని, ఇలాంటి ఫేక్ ఫొటోలు, వీడియోలకు అడ్డుకట్ట వేయాలని నెటిజన్లు కోరుతున్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. 8 మ్యాచ్‌ల్లో 5 విజయాలు సాధించిన ఆ జట్టు పాయింట్స్ టేబుల్‌లో టాప్–4లో కొనసాగుతోంది. మరో మూడు విజయాలు సాధిస్తే ఆ జట్టు ప్లే ఆఫ్స్ బెర్త్‌ను ఖరారు చేసుకోనుంది. ఆర్‌సీబీతో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. విరాట్ కోహ్లీ(54 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 73 నాటౌట్), దేవదత్ పడిక్కల్ (35 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61)హాఫ్ సెంచరీలతో ఆర్‌సీబీ.. పంజాబ్‌పై ప్రతీకారం తీర్చుకుంది.

## కేఎల్ రాహుల్ అద్భుతమైన బ్యాటింగ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో భాగంగా 40వ మ్యాచ్‌లో, ఢిల్లీ క్యాపిటల్స్ లక్నో సూపర్ జెయింట్స్‌ను 8 వికెట్ల తేడాతో ఓడించింది. టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్, ఐడెన్ మార్క్రమ్ తుఫాను హాఫ్ సెంచరీతో 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. ఇక ఛేజింగ్‌లో అభిషేక్ పోరెల్, కేఎల్ రాహుల్ అద్భుతమైన బ్యాటింగ్ ఆధారంగా ఢిల్లీ 160 పరుగుల లక్ష్యాన్ని సులభంగా చేరుకుంది. ఈ విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ పాయింట్ల పట్టికలో భారీ ఆధిక్యాన్ని సాధించింది.అక్షర్ పటేల్ కెప్టెన్సీలో, ఢిల్లీ క్యాపిటల్స్ ప్రదర్శన అద్భుతంగా ఉంది. ఐపీఎల్ 2025లో తమ 8వ మ్యాచ్ ఆడుతున్న ఢిల్లీ.. ఈ సీజన్‌లో ఆరో విజయాన్ని సాధించింది. ఇప్పటి వరకు ఆడిన 8 మ్యాచ్‌ల్లో కేవలం రెండు మ్యాచ్‌ల్లో మాత్రమే ఓడిపోయింది. ఈ విజయంతో ఢిల్లీ ఇప్పుడు 12 పాయింట్లకు చేరుకుంది. కానీ, ఇప్పటికీ రెండవ స్థానంలో ఉంది. ఎందుకంటే, గుజరాత్ మొదటి స్థానంలో ఉంది. దీని నికర రన్ రేట్ ప్రస్తుతం ఢిల్లీ కంటే కొంచెం మెరుగ్గా ఉండడమే ఇందుకు కారణం. ఈ టోర్నమెంట్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ మిశ్రమ ప్రదర్శన కనబరిచాడు. ఈ సీజన్‌లో పంత్ సేన ఇప్పటివరకు 9 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 5 మ్యాచ్‌లు గెలిచి 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. పాయింట్ల పట్టికలో ( 10 పాయింట్లతో ఐదవ స్థానంలో కొనసాగుతోంది. లక్నోకు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే, ఆ జట్టు మిగిలిన మ్యాచ్‌లలో కనీసం 4 మ్యాచ్‌లను గెలవాల్సి ఉంటుంది. అయితే, ఇది అంత సులభం కాదు. ఎందుకంటే, తదుపరి కొన్ని మ్యాచ్‌లు లక్నో వెలుపల జరగనున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ విజయంతో, ప్లేఆఫ్స్ కోసం రేసు గతంలో కంటే మరింత ఆసక్తికరంగా మారింది. గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ జట్లు 12 పాయింట్లతో మొదటి, రెండవ స్థానాల్లో ఉన్నాయి. అయితే నంబర్ 3, నంబర్ 4 స్థానాల కోసం పోరాటం ఇంకా కొనసాగుతోంది. ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు ఇంకా అగ్రస్థానానికి చేరుకునే అవకాశం ఉండగా, డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా కూడా ప్లేఆఫ్ రేసులో కొనసాగుతోంది. అదే సమయంలో, రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పటివరకు 6 మ్యాచ్‌ల్లో ఓడిపోయాయి. దీంతో ప్లేఆఫ్స్‌కు చేరుకోవాలనే ఈ రెండు జట్ల కల దాదాపుగా ముగిసినట్లే.

## లక్నో ఓటమితో ముంబైకి జాక్‌పాట్



ఐపీఎల్ 2025లో భాగంగా మంగళవారం ఢిల్లీ క్యాపిటల్స్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టును దారుణంగా ఓడించింది. లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 17.5 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 160 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. అభిషేక్ పోరెల్, కేఎల్ రాహుల్ అర్థ సెంచరీలు సాధించారు. ఈ విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ 12 పాయింట్లను కలిగి ఉంది. అయితే పాయింట్ల పట్టికలో ఢిల్లీ స్థానంలో ఎటువంటి మార్పు లేదు. వారు ఇప్పటికీ రెండో స్థానంలో ఉన్నారు. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ 9 మ్యాచ్‌ల్లో 10 పాయింట్లతో ఐదో స్థానంలో ఉంది.అయితే ఢిల్లీ క్యాపిటల్స్ విజయం ఖచ్చితంగా ఐపీఎల్ పాయింట్ల పట్టికలో కాస్త మార్పు తెచ్చినట్లు కనిపిస్తోంది. ఢిల్లీ క్యాపిటల్స్ విజయం వల్ల ముంబై ఇండియన్స్ ఎక్కువగా లాభపడుతున్నట్లు కనిపిస్తోంది. నిజానికి మ్యాచ్‌లో ఓటమి కారణంగా లక్నో సూపర్ జెయింట్స్ నెట్ రన్ రేట్ మైనస్‌కి పడిపోయింది. లక్నో5వ స్థానంలో ఉండగా.. ముంబై ఇండియన్స్ 8 పాయింట్లతో ఆరో స్థానంలో ఉంది. అయితే ఈ రోజు ముంబై ఇండియన్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడాల్సి ఉంది. ముంబై ఇండియన్స్ నెట్ రన్ రేట్ ప్లస్ లో ఉంది. కాబట్టి ఈ రోజు గెలిస్తే ముంబై జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును అధిగమించి మూడో స్థానానికి చేరుకుంటుంది.నికర రన్ రేట్ పరంగా ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కంటే మెరుగ్గా ఉంది. దాని నికర రన్ రేట్ o0.483 కాగా.. పంజాబ్ కింగ్స్ o0.177, మూడో స్థానంలో ఉన్న ఆర్సీబీ నికర రన్ రేట్ o0.472గా ఉంది. అద్భుతమైన విజయాలతో ముంబై జట్టు ప్లేఆఫ్ రేసులో ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తోంది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ రిషబ్ పంత్ పేలవమైన ఫామ్, వారి పేలవమైన వ్యూహానికి బలి అవుతున్నట్లు కనిపిస్తోంది.ప్లేఆఫ్స్‌కు చేరుకోవడానికి ఢిల్లీకి కేవలం రెండు విజయాలు మాత్రమే అవసరం!మంగళవారం జరికగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ టాస్ గెలిచి ముందుగా లక్నో సూపర్ జెయింట్స్ జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. లక్నో జట్టు మంచి ఆరంభాన్ని ఇచ్చింది. కానీ లక్నో జట్టు 6 వికెట్లు కోల్పోయి 159 పరుగులు మాత్రమే చేయగలిగారు. అనంతరం లక్ష్యఛేదనలో ఢిల్లీ సునాయాసంగా విజయాన్ని సాధించింది. ఢిల్లీ మరో రెండు మ్యాచ్‌లు గెలిస్తే ప్లేఆఫ్‌కు చేరుకోవడం దాదాపు ఖాయం.

## పాకిస్థాన్‌తో మనం క్రికెట్ ఆడవద్దు

- ఇప్పుడే కాదు ఇంకెప్పటికీ వద్దు
- మాజీ క్రికెటర్ శ్రీవాత్సవ్ గోస్వామి
- పాకిస్థాన్ చర్యలపై మండిపాటు



జమ్మూకశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడితో దేశం ఉలిక్కిపడింది. ఉగ్రవాద చర్యపై యావత్ క్రీడా లోకం విచారం వ్యక్తం చేసింది. పలువురు టీమ్‌ఇండియా క్రికెటర్లు బాధితులకు సంతాపం ప్రకటించారు. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ శ్రీవాత్సవ్ గోస్వామి పాకిస్థాన్ చర్యలపై మండిపడ్డాడు. ఇక పాకిస్థాన్?తో భారత్ క్రికెట్ సంబంధాలు తెంచుకోవాలని అన్నాడు. భవిష్యత్?లో పాక్??తో టీమ్‌ఇండియా క్రికెట్ ఆడకూడదని బీసీసీఐకి లేఖ రాశాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశాడు. వాళ్లతో క్రికెట్?కు నో చెప్పండి. పాకిస్థాన్?తో మనం క్రికెట్ ఆడవద్దు. ఇప్పుడే కాదు ఇంకెప్పటికీ వద్దు. పాకిస్థాన్? ఆతిథ్యమిచ్చిన ఛాంపియన్స్ ట్రోఫీకి టీమ్‌ఇండియా?ను అక్కడకి పంపనందుకు కొందరు ఏదో ఏదో మాట్లాడారు. రాజకీయాల కంటే క్రీడలే ఎక్కువ అని అన్నారు. మరి ఇప్పుడు జరిగిందేంటి? ఇండియన్స్?ను చంపడమే వాళ్లకు జాతీయ క్రీడ అయ్యింది. వాళ్లు అలాగే ఆడితే మనం కూడా అదే భాషలో సమాధానం చెప్పాలి. అంతేకానీ బ్యాట్?లు, బంతులతో కాదు. సంకల్పం, సహనంతో సమాధానం చెప్పాలి"నాకు చాలా కోపంగా ఉంది. ఎంతో బాధపడుతున్నాను. కొన్నినెలల కిందట లెజెండ్స్ లీగ్ ఆడేందుకు నేను కశ్మీర్ వెళ్లాను. పాహల్గామ్?ను కూడా సందర్శించాను. స్థానికులతో మాట్లాడాను. వాళ్లలో మళ్లీ చిగురించిన ఆశను చూశాను. అక్కడ శాంతి తిరిగివచ్చిందనిపించింది. కానీ ఇప్పుడు మళ్లీ రక్తపాతం. ఇది మనసును కుదిపేస్తుంది. మనవాళ్లు చనిపోతుంటే ఎన్నిసార్లు మానంగా, క్రీడా భావనతో ఉండమంటారా? ఇక చాలు. ఈసారి అలా ఉండదు' అని శ్రీవాత్సవ్ రాసుకొచ్చాడు.అయితే ఇరుదేశాల మధ్య భద్రతా కారణాల వల్ల భారత్– పాక్ మధ్య 2013 నుంచి ద్వైపాక్షిక సిరీస్?లు లేవు. ఈ దాయాది దేశాలు కేవలం ఐసీసీ టోర్నమెంట్?ల్లోనే పోటీ పడుతున్నాయి. ఇక టీమ్‌ఇండియా చివరిసారిగా 2008లో పాకిస్థాన్?లో పర్యటించింది.కాగా, కశ్మీర్ పహల్గామ్ ప్రాంతంలోని బైసరన్?లో మంగళవారం పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ దాడిలో 28మంది టూరిస్టులు మృతి చెందగా, మరో 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ దాడిని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ సహా పలువురు తీవ్రంగా ఖండించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609